01 page 24_01 page 24.qxd 23-03-2026 PM 10:44 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
24 మార్చి 2026 మంగళవారం పేజీలు 4

ప్రజా ఫిర్యాదులపై.. వెంటనే పరిష్కారం



కర్నూలు, మార్చి 23, ప్రభాతవార్త :
జిల్లాలో ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును సక్రమంగా పరిశీలించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందిన అర్జీలను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి పరిశీలించి పరిష్కరించాల్సిందిగా తెలిపారు. అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా ఉండాలని, రీ ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండి అవి మళ్లీ పెండింగ్‌లో పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వైద్యం పేరిట.. దోపిడి పర్వం..!

- స్టెతస్కోపుతో గుండె చప్పుడు కాదు జేబు చప్పుడు వింటున్నారు
- కమీషన్ల కోసం రోగిని కుంగదీస్తున్న వైద్యం

ప్రజల వైద్యం పేరిట పట్టణంలో దోపిడి విచ్చల విడిగా సాగుతోంది. ఆస్పత్రికి వచ్చిన రోగికి ఇక్కడ డాక్టర్లు స్టెతస్కోపుతో గుండె చప్పుడు కాదు జేబు చప్పుడు వింటున్నారనే విమర్శలు.. అంతేకాక ఏ వైద్యం కోసం వచ్చినా.. ప్రథమ చికిత్స అనంతరం భారీ కమీషన్ల కోసం కర్నూలు, ఆదోని, గుంతకల్లు వంటి కార్పోరేషన్ల ఆస్పత్రులకు వెళ్కండి అంటు సిఫారస్ చేయడంతో వీరికి నెలవారి ఎంత మందిని పంపితే అందుకు తగ్గట్లు నెలనెల కమీషన్ల అందుకుంటూ, ఒకప్పుడు వైద్యనారాయణో హరి వారు కాని నేడు వైద్యం వసూలు రాజాలుగా మారారు అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఆలూరు,మార్చి 23,ప్రభాతవార్త:
ఆలూరు పట్టణంలో రెండు ప్రైవేట్ ఆసుపత్రులు కాసులకు కక్కుర్తి పడి ప్రజలను చిన్న చిన్న జబ్బులు వచ్చిన పరీక్షల పేరిట మరో ఆసుపత్రికి పంపి కమీషన్లు పొందుతు అక్రమ సంపాదనకు తెరలేపారని ప్రజలు చర్చించుకుంటు న్నారు. తెల్లకోటు వేసుకున్న కొందలు వైద్య సేవా భావాన్ని విస్మరించి కాసుల వేటతో రోగికి పరీక్షలు అవసరం ఉన్న లేక పోయిన ల్యాబులకు పంపి పేదల జేబులు ఖాళీ చేయిస్తున్నారు. ఆలూరులో కొన్ని హాస్పటల్స్ రాగూరు సినీమాను మరిపించేలా వైద్యం చేస్తున్నారని, ఒక క్లినిక్‌లో ఏకంగా స్కానింగ్ మరియు బ్లడ్ శాంపిల్స్ కోసం ఓ వ్యకిని పెట్టుకొని దందా కొనసాగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తున్న వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు...

• వివరాలు 2లో

బ్లాక్ మార్కెట్లో.. గ్యాస్..!

- కొన్ని ఏజెనీల కొత్త దందా
- కమర్షియల్ గ్యాస్ లేకపోయిన హోటళ్లలో గ్యాస్ వాడకం
- డొమెస్టిక్ సిలిండర్ రూ.2000 నుంచి రూ.4000
- కమర్షియల్ సిలిండర్ రూ.4వేల నుంచి రూ.6000
- రీఫిల్లింగ్ రాడ్లతో మార్పిడి

• వివరాలు 2లో

గ్యాస్ కొరత తీవ్రంగా ఉంది.. అలాంటిదేం లేదంటుంది ప్రభుత్వం.. మరి బ్లాక్ మార్కెట్ ఎలా వచ్చింది..? ఎక్కడ ఉంది అసలు సమస్య... కమర్షియల్ సిలిండర్లు స్టాప్ చేయడమే సమస్య.. కమర్షియల్ సిలిండర్లు లేని చోట ప్రత్యామ్నాయంగా డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్నారు.. అందుకే డొమెస్టిక్ సిలిండర్ ల వాడకం రెట్టింపు అయింది... అదే గ్యాస్ సమస్య.. బ్లాక్ మార్కెట్... ఇది అక్షర సత్యం. కమర్షియల్ సిలిండర్లు సరఫరా ఆగిపోయాక ఎన్ని హోటల్లు మూతపడ్డాయి.. ఎన్ని హాస్టళ్లు మూతపడ్డాయి.. కేవలం నామమాత్రంగా 10 నుంచి 20 శాతం మాత్రమే మూతపడ్డాయి. మిగిలిన 80 లో కమర్షియల్ సిలిండర్లు ప్లేస్ లో డొమెస్టిక్ సిలిండర్లు వాడుతూ వంటలు వండుతున్నారు. నివారించాల్సిన అధికారులు ఏం చేస్తున్నారంటే..
ష్.. గప్ చుప్..

కర్నూలు మార్చి 23, ప్రభాతవార్త :
మార్కెట్లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా దాదాపుగా ఆగిపోయింది. కేవలం గ్యాస్ మీదనే ఆధారపడ్డ హోటళ్ళు, హాస్టళ్ల ఎన్ని మూతపడ్డాయి..? కేవలం 20 శాతం లోపు మాత్రమే మూతపడ్డాయి. మిగిలిన 80 హోటల్లు ప్రత్యామ్నాయ గ్యాస్ ఏర్పాట్లు లేకపోయినప్పటికీ డొమెస్టిక్ గ్యాస్ తో పని కానిచ్చేస్తున్నాయి. అంతేకాదు గ్యాస్ కొరత పేరుతో ధరలు పెంచి మరి వ్యాపారాలు చేస్తున్నారు. వాస్తవంగా ప్రభుత్వాలు కమర్షియల్ గ్యాస్ ను దాదాపుగా నిలిపివేసింది. 1 లేదా 2 ఏజెన్సీలు మాత్రమే కమర్షియల్ గ్యాస్ ను అతి తక్కువ స్థాయిలో అందిస్తున్నాయి. దీంతో హోటల్ల పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరకు కొనేందుకు హోటల్ రంగం వ్యాపారులు ముందుకు వస్తున్నారు. వారి అవసరాన్ని అవకాశంగా తీసుకుని.. గ్యాస్ అందించే కొన్ని ఏజెన్సీలు బ్లాక్ మార్కెట్లో అధిక ధరకు గ్యాస్ అమ్ముతున్నారు. ఇక్కడో ఇంకో మెలిక కూడా ఉంది. ఏజెన్సీ వ్యక్తి సిలిండర్ పై రూ.500 అదనం అంటే... డెలివరీ బాయ్ అందుకు

సంగమేశ్వర దర్శనం..

సకల పాపహరణం..!

- ఏడునదులు కలిసే ఏకైక ప్రదేశం

కొత్తపల్లి, మార్చి 23, ప్రభాతవార్తః
సప్తనదుల్లో స్నానం అచరించి సంగమేశ్వరుని దర్శనం చేసుకుంటే పాపాల నుంచి విముక్తి కలిగి మోక్షం లభించి నరకలోక ప్రవేశం తప్పుతుందని భక్తుల నమ్మకం అందువల్లే ఈ ఆలయం ఏడాదిలో కొన్ని నెలలు మాత్రమే దర్శనభాగ్యం ఉండడంతో సందర్శన కోసం భక్తులు ఎదురుచుస్తుంటారు. గత ఏడాది జూన్ చివరివారంలో ముందస్తు వర్షాల కారణంగా కృష్ణమ్మ పరవళ్ళతో ఆలయం పూర్తిగా కృష్ణమ్మ ఒడిలోకి చేరింది. శ్రీశైల జలాశయ నీటిమట్టం క్రమేపి తగ్గుతూ దాదాపుగా 8 నెలల 20 రోజుల తారువాత మార్చి 22 ఆదివారం ఆలయం పూర్తిగా బయ టపడింది. ధర్మరాజు ప్రతిష్టంపబడిన వేపదార శివలింగం దర్శన భాగ్యమిచ్చింది. ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ ఆధ్వర్యంలో ఆలయ అవరణలో ఉన్న నీరు బురదను శుభ్రపరి చారు. ఉగాది పర్వదినాన బయటపడ్డ వినాయకుడు, పంచముఖ ఆంజనేయస్వామి తదితర దేవతామూర్తులకు తొలిపూజ నిర్వ హించారు. ఆలయంలో నీరు తగ్గడంతో పెరుకుపోయిన బురదను ఇతర వ్యర్థాలను ఆదివారం శుభ్రం చేయడంతో వేపదారు శివలింగం దర్శనమిచ్చింది. ఈసంగమేశ్వర ఆలయం వేల సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్న అధ్యాత్మిక ప్రాంతం. ఎందరో మునులు తపస్సుకు ఆశయించిన స్థలం ఈసంగమేశ్వర క్షేత్రం.

కొన్ని నెలలే పూజలుః ఆలయ సముదాయం ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన ఆలయం క్రమంగా శిథిలమయి పోయింది. ప్రస్తుతం కనిపిస్తున్న ఆలయం రెండువందల సంవత్సరాల క్రితం స్థానిక ప్రజలు నిర్మించారు. సుమారు 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆలయంతో పాటు చుట్టు ప్రాకారం నిర్మించినట్లుగా శిథిలాలను చుస్తే అర్థం అవుతుంది. ప్రస్తుతం కనిపించే ప్రధాన ఆలయం అత్యంత సాదాసీదాగా ఉంటుంది. ముఖమండపం పూర్తిగా శిథిలమైపోగా అంతరాలయం, గర్భాలయం మాత్రమే దర్శనమిస్తాయి. గర్భాలయంలో సంగమేశ్వరుడు పూజలం దుకుంటున్నారు. శివుడు వెనక వైపున ఎడమ భాగంలో శ్రీలలితాదేవి కుడివైపున వినాయకుడు దర్శనమిస్తారు. శ్రీశైలం ప్రాజెక్టు నీటిలో ఈ ఆలయం పూర్తిగా మునిగిపోవడం వల్ల నిత్యం పూజలు జరగవు. నాలుగు నెలలు మాత్రమే పూజలు జరిగేవి. ఈ ఏడాది అధికవర్షాల వల్ల 8 నెలల 20 రోజుల పాటు కృష్ణమ్మ ఒడిలోనే ఉంది. సంగమేశ్వరుని దర్శనభాగ్యం ఉండడంతో ఇప్పటికే భక్తుల తాకిడి మొదలైంది.

ప్రపంచంలోనే ఏడు నదులు కలిసే ఏకైక ప్రదేశంః నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని సంగమేశ్వరంలో తుంగ, భద్ర, కృష్ణా, వేణి, భీమ, మలపహారిణి, భవనాసి అనే ఏడు నదులు కలిసే అద్భుతమైన ప్రదేశం. పురానాల ప్రకారం ప్రజల పాప ప్రక్షాళన చేస్తు పాపులను పునీతులుగా మారుస్తున్న గంగానదికి కాకి రూపం వచ్చింది. ఆ రూపం పొగొట్టడానికి సమస్త తీర్థాలలో జలకం అడుతూ తిరిగుతూ సంగమంలో స్నానం చేయగా అంతరూపం వచ్చిందని కథనం. పాప నివృతి అయినందున ఈప్రదేశానికి సంగమేశ్వరం అని పేరు.

చేరుకునే మార్గంః కర్నూలు నంద్యాల నుంచి ఆత్మకూరుకు చేరుకోవాలి అక్కడి నుండి ఆర్టీసీ బస్సు ద్వారా కొత్తపల్లి మీదుగా కపిలేశ్వరం గ్రామం నుంచి రోడ్డుమార్గంలో సంగమేశ్వరం చేరుకోవచ్చు. తెలంగాణ భక్తులు నాగార్ కర్నూలు జిల్లా సోమశిల నుంచి రోడ్డు మార్గం ద్వారా ఆలయానికి చేరుకోవచ్చు.

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో..

ఏసీబీ దాడులు..!

: 16 వెల రూపాయలు అనధికారికంగా ఉన్న డబ్బు స్వాధీనం.. 2లో
: ఫోన్‌పే ట్రాన్సాక్షన్ గుర్తించిన ఏసీబీ అధికారులు..
: కార్యాలయంలో ముగ్గురు అనధికార సిబ్బందిని గుర్తించిన ఏసీబీ..

నంద్యాల సీటీ ప్రభాతవార్త మార్చి 23 :
.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ ఉద్యోగులపై ఏసీబీ అధికారులు దాడులు చేసిన సంఘటనలు జరిగాయి. ఆ సంఘటనలు మరువకముందే సోమవారం నంద్యాల జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు డిఎస్పి సోమన్న ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు చేపట్టారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. చెయ్యి తడపందే ఆ కార్యాలయంలో పనులు జరగవు అనే నానుడి ఉంది. బల్ల కింద సొమ్ము పెడితేనే ఆ కార్యాలయంలో ఏ పనైనా జరుగుతుంది. దొంగ రిజిస్ట్రేషన్లు కూడా చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.అవినీతికి నిలయంగా మారిన సబ్ రిజిస్టర్ కార్యాలయం పై జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర ఉన్నతాధికారులకు ఏసీబీ అధికారులకు పలు ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల మేరకు ఏసీబీ డీఎస్పీ సోమన్న సోమవారం ఆకస్మికంగా సబ్ రిజిస్టర్ కార్యాలయం పై దాడులు చేపట్టారు. సోమన్న తెలిపిన వివరాల మేరకు.. నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ తో పాటు పలువురు వద్ద సొమ్ము అనాథరైజ్డ్ గా అనధికారికంగా దొరికిందని చెప్పారు. హుస్సేన్ పీరా అనే వ్యక్తి వద్ద 10,100 రూపాయలు, జనార్దన అనే వ్యక్తి టేబుల్ దగ్గర 3500 రూపాయలు, మరొక వ్యక్తి దగ్గర 250 రూపాయలు దొరికాయి అన్నారు. జిల్లా కేంద్రమైన సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఫోన్ పే ట్రాన్సాక్షన్స్ కూడా...

రైతుల సంక్షేమమే..

ప్రభుత్వ ధ్యేయం

– మంత్రి ఎన్ఎండి ఫరూక్
నంద్యాల, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధిః
రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం గడివేముల మండల పరిధిలోని కరిమద్దుల గ్రామానికి చెందిన రైతులకు ఎదురవుతున్న సాగునీటి సమస్యపై మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను రైతులు తన క్యాంపు కార్యాలయంలో కలిశారు. నీరు అందక పడుతున్న ఇబ్బందులను సాగునీటి ఎద్దడిని మంత్రి దృష్టికి తెచ్చారు. స్పందించిన మంత్రి ఫరూక్ అక్కడికక్కడే రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో ఫోన్లో మాట్లాడారు. కరిమద్దుల రైతుల సమస్య వివరించి సాగునీటి విడుదలపై చర్చించారు. అనంతరం సాగునీటిశాఖ సీఈ కబీర్ బాషతో మాట్లాడి క్షేత్రస్థాయిలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించి త్వరితగతిన రైతులకు నీరు అందేలా చూడాలన్నారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వధ్యేయమని కరిమద్దుల గ్రామ రైతుల సమస్యను అత్యంత త్వరగా పరిష్కరించి పంటలకు నీరు అందేలా చుస్తామని హామి ఇచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డిప్టిబ్యూటరీ కమిటీ సభ్యులు ఈశ్వర్‌రెడ్డి, రైతులు పూల చంద్రారెడ్డి, నాగమల్లయ్య, శివారెడ్డి, చంద్రారెడ్డి, గ్రామరైతులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధతో.. పరిష్కరించండి

– పీజీఆర్ఎస్ ద్వారా 206, రెవిన్యూ క్లినిక్స్ ద్వారా 121 దరఖాస్తులు స్వీకరణ : జిల్లా కలెక్టర్ జి రాజకుమారి
నంద్యాల, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధిః
ప్రజా ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించి ఎప్పటికప్పుడు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈకార్య క్రమంలో జేసీ కొల్లా బత్తుల కార్తీక్, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ తోగట ప్రియాంక, డిఆర్వో రామునాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తు వేగవంతంగా వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ధరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపెన్‌చేసి చూస్తుండాల న్నారు. పలుమార్లు అదేశించినప్పటికి ఇంకా 104 ధరఖా స్తులు ఒపెన్‌చేసి మాడకపోవడం విచాకరమన్నారు.
రెవిన్యూ క్లినిక్స్‌ద్వారా 121 అర్జీలుః భూ సమస్యలు సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవిన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈక్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవిన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 121 ధరఖాస్తులు స్వీకరించగా వాటిలో రెవిన్యూ గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 9, అడంగల్ సవరణలకు సంబధించినవి 24 చుక్కల భూముల క్రమబద్దికరణకు 22-ఏ భూములకు సంబంధించినవి 12, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 29 రెవిన్యూకోడ్ వివారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 14, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 30, వక్ఫ్‌భూములకు సంబంధించిన 3 ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కొన్ని ఫిర్యాదులు బనగానపల్లె మండలం పేరుసోముల గ్రామానికి చెందిన రాహుల్ పవర్ గ్రిడ్ సంస్థ వారు గ్రామస్థులకు సమాచారం ఇవ్వకుండా బాస్టింగ్ చేస్తున్నారని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించగా అందుకు సంబంధించిన అనుమతులు పరిశీలించడంతో పాటు నష్టపరిహారం కోసం కూడ ఎక్కువశాతం రైతులు ధరకాస్తు చేసుకుకోవడం జరుగుతుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని బనగానపల్లె ఆర్డీవోను కలెక్టర్ అదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

– నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్
కర్నూలు మున్సిపల్, మార్చి 23, ప్రభాతవార్తః
ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతిరోజు ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించాలని కమిషనర్ పి విశ్వనాథ్ సూచించారు. సోమవారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించిన 16 ఫిర్యాదులను స్వీకరించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని అదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డా.నాగప్రసాద్‌బాబు, డిసీపీ వెంకటరమణ, ఎంఈ మనోహర్‌రెడ్డి, మెప్మా పీడీ సుధాకర్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ ట్యాలీ పై నుంచి కిందపడి యువకుడు మృతి

గోనెగండ్ల,మార్చి,23,ప్రభాతవార్త
మండల పరిధిలోని వేముగోడు గ్రామంలో ట్రాక్టర్ ట్యాలీ పై నుంచి కిందపడి షాధిక్ బాషా(19)అనే యువకుడు మృతి చెందాడు. పోలీసులు,మృతుని బంధవులు అందించిన సమాచారం మేరకు వేముగోడు గ్రామానికి చెందిన రవిప్రకాష్‌రెడ్డి అనే రైతు తన పోలంలో బావి తవ్వించేందుకు గాను బాబన్న అనే కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించాడు.షాదిక్‌బాషా ట్రాక్టర్ పనికి వచ్చి మట్టిని తోడి ఇతర ప్రాంతాలలో వేసి వచ్చేవాడు కాగా ప్రమాద వశాత్తు ట్రాక్టర్ మట్టివేసుకొని వెలుతుండగా ఇంజన్ ట్యాలీకి మద్య ఉన్న ఇనుప రాడ్ విరిగి పోవడంతో ట్యాలీ పై ఉన్న షాదిక్‌బాషా కింద పడ్డాడు.దీంతో షాదిక్‌బాషాకు తీవ్రగాయాలయ్యాయి.అక్కడిక్కడే మృతి చెందాడు.బాధిత కుటుంబసభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నాట్లు పోలీసులు తెలిపారు.

రక్తదానము ప్రాణ దానముతో సమానము

నంద్యాల, మార్చి 23, ప్రభాతవార్తప్రతినిధి : మీ రక్తదానము ప్రాణదానముతో సమానమని జిల్లా కలెక్టరు రాజకుమారి అన్నారు. సోమవారము పిజిఆర్‌యస్‌లోబాగంగా కలెక్టరేట్ లో మీ ఇంటికి మీ డాక్టరు మొబైల్ మెడికల్ యూనిట్‌ను కలెక్టరు జెండాఊపి లాంచనంగా ప్రారంబించారు. గ్రామీన ప్రాంతల్లో క్షేత్రస్థాయిలో ప్రాధమిక అరోగ్య సేవలను మరింత బలోపేతము చేయాలనే లక్షయయంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అ ద్వర్యంలో అమలు చేస్తున్న మీ ఇంటికి మీ డాక్టరు వినూత్న ప్రాజెక్టు లో బాగంగా మొబైల్ మెడికల్ యూనిట్‌ను కలెక్టరు ప్రారంబించారు. సుమారు 1.20 కోట్ల వ్యయంలో ఏర్పాటు చేసిన యూనిట్‌ను కలెక్టరు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జేసి బత్తుకార్తీక్ డిఆర్ఓ రాంనాయక్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టరు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు వారి ఇంటి వద్దనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యం తో ఈ ప్రాజెక్టు అమలు చేస్తున్నట్లు తెలిపారు, ఈ మొబైల్ మెడికల్‌యూనిట్ మార్చిఇ నుండి మే 2026 వరకు బండిఅత్మకూరు మండలంలోని 15గ్రామాల్లో సేవలు అందించనుందన్నారు. మీ ఇంటికి మీ డాక్టరు ప్రాజెక్టు అంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇండియన రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పరేషన్ లిమిటేడ్ సంస్థ సియఎస్ఆర్ నిదుల సహకారములో అమలు చేసుత్నున్నట్లు కలెక్టరు చెప్పారు. మొత్తం రూ 8.40కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజుక్టు 01మార్చి 2026 నుండి అమల్లోకి వచ్చి మూఐదు సంవత్సరాల పాటు కొనసాగనుందన్నారు. ఈప్రాజెక్టు పార్వతీపురము మణ్యం (పాడేరు), నంద్యాల ,పల్నాడు ,తిరుపతి, డాక్టరు బిఆర్ అంబేత్కర్ కోనసీమజిల్లా , పశ్చిమగోదావరి జిల్లాలో అమలు చేస్తున్నారన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రాధమిక ఆరోగ్య సంరక్షణ ను బలోనేతము చేయడము శిశు మరణాల రేటు మాతృ మరణాల రేటు తగ్గించడము అంటు వ్యాదుల నియంత్రణ100శాతము టీకాకరణ సాదించడము వంటి లక్ష్యాలతో ఈ ప్రాజెక్టు రూపుద్దిద్దుకుందని తెలిపారు. ప్రతిమొబైల్ మెడికల్ యూనిట్‌లో ఒక వైద్యడు నర్సు, ఫార్మసిస్ట్ డ్రైవరు ఉంటారని వీరు గ్రామల్లో ప్రతి ఇంటిని సందర్శించి ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలు ఎస్సి, యస్‌టి కాలనీల్లో పేద కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు మందులు అందిస్తారన్నారు. రోజుకు సుమారు 100 మందికి సేవలు అందించే ఈ యూనిట్ నెలకు 2000మంది వరకు లబ్దిదారులను చేరుకోగలదని కలెక్టరు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకు సుమారు 14000 మందికి ఏడాదికి 2లక్షలమంది మూడు సంవత్సరాల్లో మొత్తం 6 లక్షల మందికి వైద్యసేవలు అందించనున్నట్లు తెలిపారు. మార్చి నుండి మే 2026 వరకు వివిద జిల్లాలో ఎంపిక చేసిన మండలాల్లో ఈ ప్రాజెక్టు అమలు చేయబడుతుంది.ఈ ప్రాజెక్టు పర్యవేక్షణ కోసం జిల్లా కలెక్టరు అద్వర్యంలో ప్రత్యేక అమలు కమిటిలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానము ప్రాణదానము తో సమానమని పేర్కొంటూ యువత స్వచ్ఛందం గా రక్తదాన శిబిరాల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వం అసుపత్రిల్లో సౌకర్యాలు మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో నివసించే పేదలకు ఉచిత వైద్య సేవలు అందేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి సాంకేతిక నైపుణ్యఅబివృద్ధి అదికారి శ్రీకాంత్‌రెడ్డి కోశాదికారి నాగేశ్వరరావు, రెడ్‌క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుడు భగత్ సింగ్ వర్ధంతి

కర్నూలు అర్బన్, మార్చి 23, ప్రభాతవార్త : కర్నూలు నగరంలోని గోవర్ధన్ నగర్ ఎం.పి.పి పాఠశాలలో అమరవీరుడు భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజా చైతన్య పార్టీ, ప్రజా చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజ్ గురు, సుఖ్ దేవ్, చంద్రశేఖర్ ఆజాద్, మహమ్మద్ ఇక్బాల్ మరియు వారి గురువు రాంప్రసాద్ బిస్మిల్లను స్మరిస్తూ అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కే. శివశంకర్, క్రాంతి కుమార్, షఫీ ఉల్లా తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల చరిత్రలను విద్యార్థులకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అలాగే, స్వాతంత్ర్య సమరయోధులు సాధించిన స్వేచ్ఛ ఫలాలు సమాజంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సమానంగా అందేలా చూడాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రస్తుతం రాజకీయ నాయకులు అమరవీరుల త్యాగాలను విస్మరించి స్వార్థ ప్రయోజనాల కోసం పని చేయడం దురదృష్టకరమని విమర్శించారు. ప్రజా చైతన్య పార్టీ నాయకులు అబ్దుల్లా, ఇర్ఫాన్, జాన్ బాబు, మునిస్వామి, యేసు రత్నం, మునిరంగడు కార్యకర్తలు పాల్గొన్నారు.

గంటల వ్యవధిలో కనిపెట్టిన ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి



నంద్యాల సిటీ, మార్చి 23, ప్రభాతవార్త : నంద్యాల పట్టణంలో ఆదివారం సాయంత్రము షేక్ శాలినా మరియు ఆమె భర్త పిల్లలు కలిసి బైక్ మీద చాబోలు నుండి నంద్యాల 1 టౌన్ పరిధి లో ని నడిగడ్డ లోని ఆమె చెల్లెలు ఇంటికి బట్టలు మరియు 12 తులాల బంగారాన్ని బ్యాగ్ లో పెట్టుకుని వస్తుండగా 1 టౌన్ పరిధిలోకి వచ్చేసరికి బంగారు ఉన్న బ్యాగ్ పడిపోయింది. సదరు విషయాన్ని గమనించిన ఫిర్యాదిదారులు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులకు తెలియజేసిన అనంతరం ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి తన సిబ్బంది సహాయంతో నంద్యాల టౌన్ పరిధిలో బాధితులు వెళ్లిన ప్రదేశంలోని వివిధ సి సి కెమెరాలను మరియు పట్టణ కేంద్రంలో ఉన్న కమాండ్ కంట్రోల్ లో ఉన్న సి సి కెమెరాలను పరిశీలించి సదరు బాగ్ నడిగడ్డకి చెందిన ఆటో డ్రైవర్ అయిన ఎస్ కె నూరుల్లా భాషా కి దొరికిన సమాచారము తెలుసుకుని అతన్ని పిలిపించి విచారించగా పోయిన బ్యాగ్ ని తీసుకుని ఇవ్వడం జరిగింది. సదరు బ్యాగ్ ని ఫిర్యాదు సమక్షములో పరిశీలించగా అందులో బంగారు నగలు అన్నీ ఉన్నాయని గుర్తించారు. తరువాత 12 తులాల నగలను బట్టలను ఫిర్యాదుదారులుకు అప్పగించడమయినది. కేవలం గంటల వ్యవధిలో ఇన్స్పెక్టర్ తన సిబ్బందిని అప్రమత్తం చేసి పోగొట్టుకున్న బ్యాగును కనిపెట్టి బాధితులకు ఇవ్వడంతో వారు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

హరి హర క్షేత్ర స్వాగత మండపాలకు అనుమతి



కోడుమూరు, మార్చి 23, ప్రభాతవార్త : కోడుమూరు గ్రామంలో పునః నిర్మాణం అవుతున్న హరి హర క్షేత్ర శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము పునఃనిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ విశిష్టతకు ఉపకరించేందుకు కోడుమూరు పట్టణ నలదిక్కుల ద్వారక మండపాలను ఏర్పాటు చేసేందుకు ఆలయ కమిటీ తీర్మానం చేసింది. ఈ మేరకు మండపాల ఏర్పాటు కోడుమూరు గ్రామపంచాయతీ పాలకవర్గం కూడ తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎద్దుల మహేశ్వర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు అంతా కలిసి గ్రామ సర్పంచ్ భాగ్య రత్నమ్మ, ఈఓ ఆర్డీ డి మంజులమ్మ లకు , ఎమ్మార్పీస్ ఆంధ్రయ, శానిటేషన్ అధికారి వెంకటేశ్వర్లు కు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. కోడుమూరు గ్రామములోకి ప్రవేశించు నాలుగు రహదారు లలో అనగా కర్నూలు నుండి కోడుమూరుకు వచ్చేరహదారిలో మరియు బళ్లారి నుండి కోడుమూరుకు వచ్చే రహదారిలో మరియు ఆదోని,ఎమ్మిగనూరు నుండి కోడుమూరు కి వచ్చే రహదారిలో మరియు డోన్, వెల్దుర్తి నుండి కోడుమూరుకు వచ్చే రహదారులలో మొత్తము కోడుమూరుకి నాలుగు దిక్కులలో ఉండే నాలుగు రహదారులలో వచ్చే భక్తులకు మరియు ప్రజలు అందరికీ "హరిహర "క్షేత్ర శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము అందరికీ సాదర స్వాగతము పలికే మండపాల ఆవశ్యకతను చాటి చెబుతుంది. దాతల సహకారంతో మండపాల ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయం. శ్రీకారము చుట్టి మన కోడుమూరుకు వచ్చే అందరికి స్వాగతము అని ఆహ్వానము చేసే నాలుగు స్వాగత మండపములు నిర్మాణము చేయుటకు అనుమతి పత్రమును మంజూరు చేయించి ఈరోజు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము ధర్మకర్త మరియు చైర్మన్ ఎద్దుల మహేశ్వర రెడ్డి మరియు కమిటీ సభ్యులకు అందజేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో "హరి హర" క్షేత్ర శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన ధర్మకర్త మరియు చైర్మన్ ఎద్దుల మహేశ్వర్ రెడ్డి మరియు దేవస్థానం కమిటీ సభ్యులు రాజశేఖర్ ,దామోదర్ వెంకటస్వామి, రంగస్వామి, విజయ సారథి,చిప్పి వీరేష్ ,గంగాధర ఆచారి ,కిషోర్ ,రామకృష్ణ వార్డ్ మెంబర్ రవి పాల్గొన్నారు.

అడవుల సంరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలి

దేవనకొండ, మార్చి 23, ప్రభాతవార్త; అడవుల సంరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని పత్తికొండ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నూర్జహాన్, గుండ్లకొండ బీట్ ఎఫ్‌బీఓ కె.బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని నేలతలమరి గ్రామంలో అడవుల ప్రాముఖ్యత గురించి, వన్యప్రాణుల సంరక్షణ గురించి, అడవికి నిప్పు పెట్టడం వల్ల మానవాళికి ముప్పు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వన్య ప్రాణాలను వేటాడినా, చంపినా వాటిని వన్యప్రాణుల చట్టం ప్రకారం నేరంగా పరిగణించి జైలుకు తరలించడం జరుగుతుందన్నారు. వన్యప్రాణులకు ఎలాంటి హాని చేయకూడదన్నారు. ఎక్కడైనా వన్యప్రాణులైన జింకలు కుక్కల దాడిలో గాయపడి ఉంటే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. జింకలను కాపాడి వాటిని అడవిలోకి వదులుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి బీట్ ఎఫ్‌బీఓ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

నాపరాళ్ల ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి



క్రిష్ణగిరి, మార్చి 23, ప్రభాతవార్త : మండల పరిదిలోని ఎరుకలచెర్వు గ్రామ సమీపంలోని నాపరాళ్లలోడుతోవెలుచున్న ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడి బేతంచెర్లమండలం గొర్లగుట్ట గ్రామానికి చెందిన బిడిగి ప్రసాదు(32) అనే వ్యక్తి మృతి చెందినాడు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు గొర్లగుట్ట గ్రామానికి చెందిన మృతుడు ప్రసాదు కూలీ పనుల చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజువారిలాగానే పనినిమిత్తం నాపరాళ్ల ట్రాక్టర్‌కు లోడు కూలీ పనులకు ఆదివారం రాత్రి బయలుదేరి వెళ్లాడు బండలు లోడు చేసుకొని క్రిష్ణగిరి మండలం ఎరుకలచెర్వు గ్రామానికి సోమవారం తెల్లవారుజామున సరికే చేరుకున్నారు. బండల లోడుపై మృతుడు ప్రసాదు కూర్చొని ఉన్నారు. ట్రాక్టర్ డ్రైవరు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో ఎరుకలచెర్వు సమీపంలో ట్రాక్టరు అదుపు తప్పి పడిపోయినది.రాళ్లపై కూర్చొని ఉన్న ప్రసాదు మీద రాళ్లు పడి అక్కడికక్కడే మృతి చెందినాడు.మృతుడు బార్య మహేశ్వరి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ క్రిష్ణమూర్తి పెర్కొన్నారు.

ఆప్కో విలీన నిర్ణయం వెనక్కి తీసుకోండి



ఎమ్మిగనూరు టౌన్, మార్చి 23, ప్రభాతవార్త : ఎమ్మిగనూరు చేనేత సహకార సంఘాన్ని ఆప్కోలో విలీనం చేసే కూటమి ప్రభుత్వ నిర్ణయంపై వైఎస్ఆర్సిపి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్సిపి జిల్లా చేనేత హస్తకళవిభాగ అధ్యక్షులు చేనేత మల్లికార్జున కర్నూలు పిజిఆర్ఎస్ లో జాయింట్‌కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఆయన మాట్లాడుతూ, చేనేత సహకార సంఘాలు అనేవి వేలాది చేనేత కార్మికుల జీవనాధారమని, వాటిని బలవంతంగా ఆప్కోలో విలీనం చేయడం అనేది చేనేత కార్మికుల హక్కులను దెబ్బతీసే కుట్రగా అభివర్ణించారు. తక్షణమే ఈ విలీనం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే,జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. చేనేత రంగాన్ని కాపాడేందుకు చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. చేనేత కార్మికులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

గడివేముల, మార్చి 23, ప్రభాతవార్త; మండలంలోని బిలకలగూడూరు గ్రామంలో జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ కంపెనీ వారు ఉచిత వైద్యశిబిరం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిలకలగూడూరు టీడీపీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ వి.సుదర్శన్‌రెడ్డి, పి.జయప్రకాష్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ వైద్యశిబిరం నిర్వహించినందుకు జిందాల్ కార్యనిర్వహణ అధికారులకు, అమిలియో ఆసుపత్రి వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామంలో ఉన్న ప్రజలు బీపీ, షుగర్, ఆస్తమా, అలర్జీ ఉన్న వారు, గర్భిణీ మహిళలకు వైద్య శిబిరం వద్దకు వచ్చి వైద్యులు ఇచ్చిన మందులు, సూచనలను పాటించాలన్నారు. ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవలని కోరారు.

యాజమాన్య పద్ధతిలో అధిక దిగుబడులు

హాలహర్వి, మార్చి 23, ప్రభాతవార్త; యాజమాన్య పద్ధతిలో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ జిలానీబాషా అన్నారు. మంగళవారం మండలంలోని గూళ్యం గ్రామంలో సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటల సాగుకు ముందు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల అధిక దిగుబడులు వస్తాయన్నారు. రసాయనిక ఎరువుల వాడకం వల్ల భూమి సారవంతం కోల్పోతుందని సూచించారు. రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్లను అందిస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు వెంకటలక్ష్మి, మనోజ్ఞ పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాన్నిస్తాయి



హొళగుంద, మార్చి 23, ప్రభాతవార్త; క్రీడలు మానసికోల్లాన్నిస్తాయని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవిందగౌడ్, ఆయన తనయుడు, యువ నాయకుడు ఈబీజీ లక్ష్మీనారాయణగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని పెద్దహ్యాట గ్రామంలో దేవర సందర్భంగా నిర్వహించిన మండల సా ్థయి కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ అత్యంత ఉత్సాహభరితంగా, క్రీడాస్ఫూర్తితో జరిగింది. గ్రామ యువతలో క్రీడలపై ఉన్న ఆసక్తి పెంపొందించే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను అద్భుతంగా నిర్వహించారు. మొదటి బహుమతి రూ.20 వేలను వందవాగిలి టీంకు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవిందగౌడ్, తనయుడు, యువ నాయకుడు ఈబీజీ లక్ష్మీనారాయణగౌడ్ చేతులమీదుగా అందజేశారు. 2వ బహుమతి రూ.15 వేలు రన్నర్ కప్ పోటీ చివరి వరకు ఉత్కంఠ భరితంగా పోరాడిన కేఎంటీ టీంకు ఎస్.సి.శివప్రకాష్ (లెజెండ్) అందించారు. 3వ బహుమతి రూ.10 వేలు పెద్దహ్యాట టీంకు మంజునాథ్ (ఫైనాన్స్) అందించారు. నాయకులు మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు. పెద్దహ్యాట దేవర పురస్కరించుకుని ఇంత గొప్ప స్థాయిలో కబడ్డీ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కంటి ఆస్పత్రి ఉద్యోగిపై శానిటైజేషన్ సంస్థ ప్రజాధర్భర్ల ఫిర్యాదు

కర్నూలు హాస్పటల్, మార్చి 23, ప్రభాతవార్త: మేము కర్నూలు సర్వజన వైద్యశాలలో శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న పద్మావతి హాస్పిటాలిటీ ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పి హెచ్ ఎఫ్ ఎం ఎస్) సిబ్బంది. ప్రస్తుతం మా కంటి ఆస్పటల్ విభాగంలో సుమారు 24 మంది కార్మికులు పనిచేస్తున్నారు. అయితే, కంటి ఆసుపత్రి విభాగంలో కాంట్రాక్ట్ ఆధారంగా అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తున్న ఒక ఉద్యోగి పై కార్మికులతో అనుచితంగా వ్యవహరిస్తున్నారు. శానిటేషన్ వర్కర్లను వ్యక్తిగత పనులకు ఉపయోగించుకోవడం,తనమాట వినని సూపర్వైజర్లను తరచూ మార్చడం వంటి చర్యలు తీసుకుంటు న్నారు.గత ఒకనెలలోనే ఐదుసార్లు సూపర్వైజర్లను మార్పుడంజరిగింది. అర్హతలు లేని వ్యక్తు లను సూపర్వైజర్లుగా కొనసాగించడం జరుగుతోంది. మేము కష్టపడి పనిచేస్తున్నప్పటికీ, నెలవారీ స్కోరింగ్ విషయంలో సరైనన్యాయం చేయడంలేదు. దీనివల్ల కార్మికులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆమె వ్యవహారం నియంతలా ఉండటంతో, మా సమస్యలను దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయిలో విచారణ జరిపించి, తగిన చర్యలు తీసుకొని అధికారి ని తొలగించవలసిందిగా మనవి చేస్తున్నాము

30న అంతర్ రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

కొత్తపల్లి, మార్చి 23, ప్రభాతవార్త: శ్రీరామనవమి పండుగ, రథోత్సవం సందర్భంగా ఎదురుపాడు గ్రామంలో మార్చి 30న అంతర్‌రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు (4పల్ల విభాగం) నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ పెద్దలు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు దాతల ద్వారా నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మొదటి బహుమతిగా రూ.40 వేలు, రెండవ బహుమతిగా రూ.30 వేలు, మూడవ బహుమతిగా రూ.20 వేలు, నాల్గవ బహుమతి రూ.15 వేలు, ఐదవ బహుమతి రూ.10 వేలు, అరవ బహుమతిగా రూ.5 వేలు దాతలచే బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనేవారు మార్చి 30 సోమవారం ఉదయం 6.30 గంటల లోపు ఎంట్రి ఫీజు రూ.500 చెల్లించి పేర్లు నమోదుచేసుకోవాలని గ్రామపెద్దలు, కమిటీ మెంబర్లు తెలిపారు. వివరాలకు 9885036724, 9052059489, 8142232830 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

ఆళ్లగడ్డ మహిళా శిల్పి భువనేశ్వరీకి శివంగి అవార్డు

ఆళ్లగడ్డ, మార్చి 23, ప్రభాతవార్త: ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్రచారి కుమార్తె మహిళా శిల్పి శిల్పి భువనేశ్వరీనికి అరుదైన అవార్డు దక్కింది. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా నిర్వహించిన కార్య క్రమంలో 2026 సంవత్సరానికి గాను మహిళా శిల్పిగా భువనేశ్వరీకి శివంగి అవార్డు వరించింది. ఆమెకు ప్రముఖుల చేతుల మీదుగా శివంగి అవార్డును ప్రధానం చేశారు.ప్రముఖులు మాట్లాడుతూ భువనేశ్వరీ ప్రతిభను ప్రశంసిస్తు కళారంగానికి ఆమె చేస్తున్న సేవలను కొనియాడారు. భువనేశ్వరీకి ఈ అవార్డు లభించడం పట్ల స్థానిక శిల్పకళా అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల ప్రవేశాలకు మార్చి 30 లోపు ధరఖాస్తులు చేసుకోవాలి

కొలిమిగుండ్ల, మార్చి 23, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల యందు మొదటి సంవత్సరం ఇంటర్ ఎంపీసీ చదివే అమ్మాయిలు ఈనెల 30 లోపు ప్రవేశానికి ధరఖాస్తు చేసుకోవాలని పాఠశాల అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్నిగ్రామాల్లో ఉన్న విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నూతన సాంకేతికతను యువత అందిపుచ్చుకోవాలి



కర్నూలు విద్య, మార్చి 23, ప్రభాతవార్త: ఎప్పటికప్పుడు అందిస్తున్న నూతన సాంకేతికతను యువత అందిపుచ్చుకోవాలని రాయలసీమ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకట బసవరావు పిలుపునిచ్చారు. ఐఐటి హైదరాబాద్, ఐఐఐటిడిఎం కర్నూలు సంయుక్త భాగస్వామ్యంలో 23 నుండి 27వ తేది వరకు వర్శిటిలో నిర్వహిస్తున్న డ్రోన్ టెక్నాలజీపై స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ఆయన అన్‌లైన్ విధానంలో ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ వర్శిటి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేవిధంగా ఈకార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్శిటి రెక్టార్ ఆచార్య ఎన్‌టికే నాయక్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాను ప్రభుత్వం డ్రోన్ హబ్‌గా ప్రకటించిందని జిల్లాలో డ్రోన్‌లకు సంబంధించిన కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. ఈదిశగా ఐఐఐటిడిఎం ఎంతో కృషిచేస్తుందని ప్రశంసించారు.ఈకార్యక్రమ నిర్వహణకు గత నాలుగైదునెలలుగా ప్రయత్నిస్తున్నట్లు రిజిస్ట్రార్ డా.విజయ్ కుమార్ నాయుడు తెలిపారు. ల్యాండ్ సర్వే దగ్గర నుండి అనేక విషయాల్లో డ్రోన్ టెక్నాలజీ ఏవిధంగా ఉపయోగపడుతున్నది వర్శిటి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి విశ్వనాథరెడ్డి వివరించారు. కార్యక్రమంలో ఆచార్య వెంకటసుందరానంద్, డా.కె కృష్ణానాయక్, ఐఐటి హైదరాబాద్ ప్రొఫెసర్ వల్లూరి శివప్రసాద్, డా.కె నాగరాజు, డా. రవికుమార్‌లు ప్రసంగించారు. ఐక్యూఏసీ డైరెక్టర్ ఆచార్య ఆర్ భరత్‌కుమార్, కో కన్వీనర్ శరత్ మనోహర్‌తో పాటు వివిధ శాఖల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యం పేరిట.. దోపిడి పర్వం..!

(మొదటి పేజీ తరువాయి) : ఈ ప్రైవేట్ వైద్యశాలల నుండి నెలనెల మామూళ్ళు వసూలు చేసుకుంటు పేద ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారనే ప్రజలు బాహాటంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారు.స్థానిక 'రెండు ఆ వైద్యశాలలలోకి చికిత్సకు వెళితే అక్కడి వైద్యులు రోగం ఉన్న లేక పోయినా హంగామా ప్రదర్శిస్తూ పరిస్థితి తీవ్రంగా వుంది వెంటనే ఆసుపత్రిలో చేరాలని రోగులకు సూచిస్తూ తమ వైద్యశాలలోని గదులను లాడ్జీ చికిత్సకు వెళితే అక్కడి వైద్యులు లేని పోనీ రోగం ఉన్న లేక పోయిన హంగామా ప్రదర్శిస్తు పరిస్తితి తీవ్రంగా వుంది వెంటనే ఆసుప్రతిలో చేరాలని రోగులకు సూచిస్తూ తమ వైద్యశాలలోని గదులను లాడ్జీ గదులలో తరహాలో గదులు అధిక రేట్లకు అద్దె వసూలు చేసుకుంటు లక్షల్లో అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు. ధనిక, పేద అన్న తేడా లేకుండా అక్రమంగా రోగులనుండి భారీగా డబ్బులు వసూలు చేసుకుంటు కోట్లకు పడగలెత్తుతున్నారు అని ప్రజలు ఆరోపిన్నారు. అక్కడ ఉన్న వైద్యులు రోగులకు తమ స్థాయికి మించి ఠాగూరు సినిమా లో లాగా చికిత్సలు,ఒకొక్కసారి నర్సులే డాక్టర్లుగా చికిత్సలుఅంధిస్తూన్నారని తెలిసింది. ఇప్పటికైన పట్టణంలో దందాకొనసాగిస్తున్న రెండు ప్రైవేటు వైద్యశాలలపై సంభంధిత జిల్లా ఉన్నతాది.కారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో.. ఏసీబీ దాడులు..!

(మొదటి పేజీ తరువాయి) : వేల రూపాయల్లో జరిగినట్లు స్క్రీన్ షాట్ ద్వారా మేము గుర్తించామని ఏసీబీ డిఎస్పి సోమన్న తెలిపారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ ఓ వ్యక్తి నుంచి 37 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా సబ్ రిజిస్టర్ చేరాయని ఆ స్క్రీన్ షాట్ ని కూడా మేము తీసుకున్నామన్నారు. లోతుగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. వీటితోపాటు చాలా సొమ్ము ఫోన్ పే ట్రాన్సాక్షన్స్ జరిగిందని వాటన్నిటిని కూడా లెక్క కడుతున్నామన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అనధికారికంగా ముగ్గురు ప్రైవేటు వ్యక్తులను నియమించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వారిని నియమించుకోకూడదు అన్నార. వీరి ద్వారానే వారు సొమ్మును ట్రాన్సాక్షన్ చేస్తున్నారని తెలిసిందన్నారు. వీరిముగ్గురి ద్వారా డబ్బు కలెక్ట్ చేసుకోవడం అధికారులకు పంపటం జరుగుతుందన్న పలు ఫిర్యాదులు మాకందాయి. ప్రైవేటు వ్యక్తులను సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అనధికారికంగా నియమించుకోకూడదు. కానీ ఇక్కడ నియమించుకోవటంలో ఉన్న అంతర్థానం పరమార్థం మేము గ్రహించామన్నారు. అనదికార వ్యక్తుల పేర్లను కూడా తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మేముదాడులు చేసినప్పుడు 12 మంది డాక్యుమెంటరీ రైటర్స్ కార్యాలయం లో ఉండటం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంటరీ రైటర్లు ఉండకూడదు అన్నారు.ప్రభుత్వం అంత ఆన్లైన్ ట్రాన్సాక్షన్ పెట్టినప్పటికీ కార్యాలయంలోనే వీరుఉండటం అందులో ఉన్న గూడార్థం ఏమిటో మేము గ్రహించగల మన్నారు. కమర్షియల్ బిల్డింగ్ ను రెసిడెన్షియల్ బిల్డింగ్ గా చూపించి అండర్ వేల్యూయేషన్ సర్టిఫికెట్ ద్వారా ప్రభుత్వానికి రావలసినట్యాక్స్ లక్షలాదిరూపాయలు ఎగ్గొట్టుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయ న్నారు. తప్పుడు డాక్యుమెంట్ల ద్వారా రిజిస్ట్రేషన్ కూడా వేలాది రూపాయలు తీసుకుని చేస్తున్నారని ఆరోపణలు ఈ కార్యాలయంపై వచ్చాయన్నారు.జిల్లా రిజిస్టర్‌కార్యాలయంలో సురేఖ అనే జూనియర్ అసిస్టెంట్ మహిళ కు కూడా కార్యాలయంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ అయిన హుస్సేన్ పీరా అనే వ్యక్తి ఫోన్ పే ద్వారా ట్రాన్సాక్షన్స్ చేపట్టాడని చెప్పారు. వీటన్నిటిని కూడా కూలంకషంగా పరిశీలించి దర్యాప్తు జరుపుతున్నామన్నారు. మొత్తం పై సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఇంకా లోతుగా విచారణ చేస్తున్నట్లు డిఎస్పి సోమన్న తెలిపారు. ఓ పక్క సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఏసీబీ దాడులు జరుగుతుంటే డాక్యుమెంటరీ రైటర్లు అన్ని షాపులను మూసివేయడం విశేషం.ప్రభుత్వ సీనియర్ లెక్చరర్లు పంచాయతీ దారుల సమక్షంలో ఏసీబీ సిబ్బంది పంచనామా చేస్తున్నారు. కెసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు తెలిపారు.

బ్లాక్ మార్కెట్లో.. గ్యాస్..!

(మొదటి పేజీ తరువాయి) : మరో రూ.500 అదనంగా చేర్చి వెయ్యి రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నాడు. ఈ విషయం సాధారణ వ్యక్తులకు కూడా తెలిసిన విషయమే. మరి నివారించాల్సిన అధికారులు మాత్రం ఎవరైనా సమాచారం ఇస్తే పట్టుకుంటారట.. లేదంటే సర్దుకుంటారట.. కమర్షియల్ సిలిండర్ల సరఫరా లేకపోయినప్పటికీ.. హోటల్ ఎలా నడుపుతున్నారనే చిన్న విషయాన్ని ఆలోచిస్తే సరిపోతుంది. ఆ మాత్రం ఆలోచన అధికారులకు లేదా.. ఆ అధికారులను పర్యవేక్షించే ఉన్నతాధికారులకు కూడా ఆ ఆలోచన లేదా అనే ప్రశ్న బహిరంగంగా వినిపిస్తోంది. కర్నూలు జిల్లాలో 600లకు పైగా హోటల్లు ఉన్నాయి. ఒక కర్నూలు నగరంలోని 200 పైగా హోటళ్ళు ఉన్నాయి. ఈ హోటలన్ని గ్యాస్ ఆధారంగానే వంటలు చేస్తుంటాయి. హఠాత్తుగా యుద్ధం నేపథ్యంతో కమర్షియల్ సిలిండర్ల సరఫరా ఆగిపోయింది. గ్యాస్ కి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అంటే బ్లాక్ మార్కెట్లో గ్యాస్ కొనడం కాదు. కరెంటు, కట్టెలు తదితర వస్తువుల వినియోగంతో వంటలు చేయాలి. అలాంటి ప్రత్యామ్నాయాలు నామమాత్రంగానే కనిపిస్తున్నాయి. పట్టణ ప్రాంతాల్లో ఉన్న హోటల్ కు వంట సరుకు అందించడం కూడా చాలా కష్టం. ఇప్పటికే కట్టెల డిపోలు దాదాపుగా మూతపడ్డాయి. ఇలాంటి పరిస్థితులలో హోటళ్లకు వంట సరుకు అందించడం అంటే చాలా కష్టం. అక్కడక్కడ ఉన్న సామిల్‌లోని వేస్టేజ్ ని వంట సరుకుగా వాడుతున్నారు. గ్యాస్ ప్రత్యామ్నాయంతో హోటల్లు నడవడం చాలా కష్టమైన పని.ఈ పరిస్థితిని ఆసరా చేసుకొని అక్రమార్కులు బ్లాక్ మార్కెట్ కి తెర తీశారు. ఏజెన్సీలు డొమెస్టిక్ సిలిండర్లకు మాత్రమే గ్యాస్ అందించాలి. అందునా సిలిండర్ కు సిలిండర్ కు 25 రోజుల బుకింగ్ గ్యాప్ ఉండాలి. దీంతో గ్యాస్ వాడకంపై కంట్రోల్ ఏర్పడింది. ఇలాంటి పరిస్థితులలో హోటళ్లకు ఇతర వ్యాపార సంస్థలకు గ్యాస్ చాలా అవసరం అయింది. యుద్ధ నేపథ్యం కావున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వం చెబుతుంది. ఆ ఏర్పాట్లకు అవకాశం లేక వ్యాపార సంస్థలు గ్యాస్ పైన ఆధారపడుతున్నాయి. దీంతో సాధారణ వినియోగదారులకు అందించాల్సిన గ్యాస్ ను కొన్ని ఏజెన్సీలు పక్కదారి పట్టిస్తున్నాయి. కర్నూలు నగరంలోని ఒక గ్యాస్ ఏజెన్సీ గ్యాస్ సరఫరాలో చేసిన మాయాజాలం ఇలా ఉంది. మాధవ నగర్ కేంద్రంగా ఉన్న ఏజెన్సీ కి షరీఫ్ నగర్ కు చెందిన ఒక వినియోగదారుడు ఈనెల 10వ తేదీన గ్యాస్ బుక్ చేశాడు. ఆ మేరకు 12వ తేదీ గ్యాస్ బుక్ అయినట్లు సెల్ ఫోన్లో మెసేజ్ వచ్చింది. తర్వాత ఈనెల 14వ తేదీన గ్యాస్ డెలివరీ అయినట్లు మెసేజ్ వచ్చింది. ఆ తర్వాత ఈనెల 19న బ్యాంకు నుంచి సబ్సిడీ రూ.41.79 పైసలు బ్యాంకు ఖాతాలో జమ అయినట్లు మెసేజ్ వచ్చింది. కానీ గ్యాస్ మాత్రం రాలేదు. ఇంకో విషయం గ్యాస్ సరఫరా లో కీలకమైన ఓటీపీకి సంబంధించిన మెసేజ్ కూడా రాలేదు. అంటే సదరు గ్యాస్ ఏజెన్సీ వినియోగదారుని ఎలా మోసం చేస్తున్నాడో ఇక్కడ అర్థమవుతుంది. ఈ విధంగానే కాక చాలా రకాలుగా సాధారణ వినియోగదారులకు ఇవ్వాల్సిన గ్యాస్ ను ఇవ్వకుండా ఇచ్చినట్లు రికార్డుల్లో చూపించుకుంటూ.. గ్యాస్ ని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారు. ఇక బ్లాక్ మార్కెట్లో ఏజెన్సీ నిర్వాహకులు రూ.500 అదనం అంటే గ్యాస్ డెలివరీ బాయ్ మరో రూ.500 అధనంగా చేర్చి 1000 రూపాయలు వసూలు చేస్తున్నాడు. ఈ విధంగా బ్లాక్ లో గ్యాస్ సరఫరా సాఫీగా సాగుతోంది. కమర్షియల్ సిలిండర్ల సరఫరా ఆగిపోయి చాలా రోజులైనప్పటికీ ఇంకా మార్కెట్లో కమర్షియల్ సిలిండర్లు వాడుతూనే ఉన్నారు. అది ఎలా సాధ్యమంటే డొమెస్టిక్ సిలిండర్ నుంచి గ్యాస్ ను అక్రమంగా కమర్షియల్ సిలిండర్ లోకి మార్చుతున్నారు. అంతగాను రి ఫీలింగ్ రాడ్ అనే ఒక చిన్నపాటి పరికరాన్ని ఉపయోగించి కమర్షియల్ సిలిండర్లు నింపుతున్నారు. అంతే కాదు సాధారణ సిలిండర్ లో సైతం ఉండాల్సిన గ్యాస్ కూడా ఒకటి రెండు కేజీలు ఖాళీ సిలిండర్లలోకి మార్చుతున్నారు. ప్రస్తుత కొరత సమయంలో సిలిండర్ తూకాల గురించి అడిగేవాడే లేదు. ఏది ఏమైనా గ్యాస్ కొరతతో కేవలం బ్లాక్ మార్కెట్ దారులు మాత్రమే లబ్ది పొందుతున్నారు.

వివరణ: గ్యాస్ బ్లాక్ మార్కెట్ పై డిఎస్ఓ రాజా రఘు వీర్ ను ప్రభాతవార్త వివరణ కోరగా... తమ పరిధిలో చాలా పకడ్బందీగా గ్యాస్ సరఫరా చేస్తున్నామన్నారు. బ్లాక్ మార్కెట్ కి సంబంధించి ఇప్పటికే చాలా దాడులు చేసి సిలిండర్లు సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేయమన్నారు. ఇంకా సమాచారం ఉంటే పట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

– మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం, మార్చి 23, ప్రభాతవార్త; నేషనల్ కెరీర్ సర్వీస్ జాబ్‌మేళా సందర్భంగా మంత్రాలయం పట్టణంలో ఈనెల 28వ తేదీన నిర్వహించే ఉద్యోగమేళాలకు సంబంధించిన కరపత్రాలను మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌మేళాకు 17 ప్రముఖ కంపెనీలు హాజరు కానున్నాయని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఉద్యోగాలను సాధించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

దేశ విముక్తికోసం ఉరికంభం ఎక్కిన అమరవీరులకు ఘన నివాళి

ఆళ్లగడ్డ, మార్చి 23, ప్రభాతవార్త: భారత స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారి పాలన నుండి భారతదేశ విముక్తి కోసం ఉరికంభం ఎక్కిన అమరవీరులు భగత్‌సింగ్, రాజ్ గురు, షాహిద్ సుఖదేవ్‌లకు సోమవారం స్థానిక ప్రజ్ఞా హైస్కూల్‌లో ప్రజ్ఞా విద్యాసంస్థల డైరెక్టర్ హేమలతారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమానికి అప్సా ఆళ్లగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు టి అమీర్ బాషా ముఖ్య అతిథిగా హాజరయి స్వాతంత్ర్య సమరయోధులైన భగత్‌సింగ్ రాజ్‌గురు, షాహిద్ సుఖ్‌దేవ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారి పరిపాలన నుండి దేశ విముక్తి కోసం బ్రిటిష్ వారి పరిపాలన నుండి దేశ విముక్తి కోసం బ్రిటిష్ వారి ఉరికంభం ఎక్కిన భగత్‌సింగ్ రాజ్‌గురు, షాహిద్ సుఖదేవ్‌ల ఆశయసాధనకు కృషిచేయాలని ఆయన కోరారు.

ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

హొళగుంద, మార్చి 23, ప్రభాతవార్త: బీసీ సింహ గర్జనలో చేసిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్‌ఖమర్‌కు వినతి పత్రం అందించినట్లు బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్, రాష్ట్ర ఈసీ మెంబర్ కంది వరుణ్‌కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం వారు జేసీని కర్నూలులో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 79 సంవత్సరాలుగా బీసీలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనుకబాటుతనం గురించి ప్రభుత్వానికి తెలియనిది కాదన్నారు. ఈ చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దాలనే లక్ష్యంతో మా బీసీవై పార్టీ బీసీ సింహ గర్జన ద్వారా బీసీల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన బీసీ రక్షన చట్టం వెంటనే అమలు చేయాలని, అమరావతి రాజధాని ప్రాంతంలో బీసీలకు వెయ్యి ఎకరాలు కేటాయించాలన్నారు. ప్రభుత్వం మా డిమాండ్లను స్పందించనిపక్షంలో మా పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ నేతృత్వంలో ఏప్రిల్ 11న శాంతియుతంగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.

బనగానపల్లెలో వైఎస్సార్సీపీ నేతల పాత్రికేయుల సమావేశం

బనగానపల్లె, మార్చి 23, ప్రభాతవార్త : పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో జిల్లా వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వైఎస్సార్సీపీ యువజన విభాగం కార్యదర్శి అంబటి రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోందని ఆరోపించారు. ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి మాట తప్పిందని విమర్శించారు. రెండేళ్ల పాలనలో ప్రచారం తప్ప ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎలాంటి పనులు చేయలేదని అన్నారు. సంవత్సరానికి 4 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వాలంటీర్లకు నెలకు రూ.10,000 ఇస్తామని చెప్పి అమలు చేయలేదని, అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతికి నెలకు రూ.1,500 ఇస్తామని ఇచ్చిన హామీ కూడా నెరవేర్చలేదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్సీపీ పార్టీ తరఫున పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల యూత్ అధ్యక్షుడు తుర్పింటి శ్రీనివాస రెడ్డి, కోవెలకుంట్ల మండల వైఎస్సార్సీపీ యూత్ అధ్యక్షుడు సింగారెడ్డి రాంభూపాల్ రెడ్డి, యూత్ లీడర్ ధనికొండ నాగేశ్వర్ రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు గోపిరెడ్డి నాగేష్ రెడ్డి, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు గున్నాల శేష జస్వంత్ రెడ్డి, అవుకు మండల యూత్ అధ్యక్షుడు మూరం నర్సి రెడ్డి, జనార్దన్ రెడ్డి, జాకీర్, రియాజ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఉచిత ఎంసెట్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నందికొట్కూరు, మార్చి 23, ప్రభాతవార్త: పట్టణంలోని సాయిరాం కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత ఎంసెట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సాయిరాం విద్యా సంస్థల అధినేత సుధాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉచిత ఎంసెట్ కోచింగ్ తరగతులు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన మాట్లాడుతు విద్యార్థులు సమయాన్ని వృదాచేయకుండా ఇలాంటి కోచింగ్ సెంటర్లను సద్వినియోగం చేసుకొని తమ భవిషత్‌ను చూచుకోవాలని ఆయన సూచించారు. గత 76 సంవత్సరాలుగా ఏబీవీపి విద్యార్తుల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు చూసిందని కేవలం ఇక్కడే కాకుండా దేవ వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిందని ముఖ్యవక్త నగేష్, ఏబీవీపి జిల్లా కన్వీనర్ యుగంధర్ అన్నారు. ఏబీవీపి రేవంత్, పరమేష్, కార్తీక్, అద్యాపకులు వలి, రంగయ్య పాల్గొన్నారు.

అమరవీరులకు ఘనంగా జోహార్లు

నందికొట్కూరు, మార్చి 23, ప్రభాతవార్త: స్వాతంత్ర సమరవీరులైన భగత్ సింగ్ సుకుదేవ్ రాజ్‌గురులను స్మరించుకుంటూ ఘనంగా నివాళీలు అర్పించారు. సోమవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమరయోదుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఉపాధ్యాయిని డి. హాసీనాబీ విద్యార్థులకు సమరయోదులు దేశం కోసం చేసిన త్యాగాలను విద్యార్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

తుగ్గలి,మార్చి 23,ప్రభాతవార్త: పశువుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు తెలిపారు.సోమవారం మండల పరిదిలోని రాంపల్లి గ్రామం లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలోనిర్వహించిన గాలికుంటవ్యాధి నివారణ అవగాహనే సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. పశువులకు సచివాలయ ం పశువైద్యసిబ్బంది వంశీ గాలికుంటు వ్యాధులటీకాలను వేశారు. తిరుపాల్ నాయుడు మాట్లాడుతు పశువులను ఆరోగ్యానికి ప్రభుత్వం అన్ని విదాల అండగా నిలుస్తోందని భరోసా ఇచ్చారు.పశుగ్రాసం వైద్యసదుపాయాల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఒక్కసారి మా కాలనీ వైపు చూడండి

ఆలూరు, మార్చి 23, ప్రభాతవార్త: అయ్యా పాలకులు, అధికారులు ఒక సారి మాకాలనీలోపర్యటించి మేము పడుతున్న ఇబ్బందులను చూచాకైన మీరు తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్న కోటవీధి కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో కోటవీధికి ఒక ప్రత్యేక పేరు ఉంది. కారణం ఈ కాలనీలో ఎంతో ప్రసిద్ధి గాంచిన దేవాలయాలు ఇక్కడ ఉన్నాయి. దీంతో నిత్యంభక్తులు,స్థానికులతో ఈ ప్రాంతం ఎంతో రద్దీగా ఉంటుంది. అలాంటి వీధిలో గత కొంత కాలంగా పారిశుద్యం లోపించడంతో డ్రైనేజీ లలోని మురికి నీరు నిండి ఆనీరు ప్రదాన రహాదారిపై ప్రవహిస్తుండడంతో నడిచి వెళ్ళేందుకు కూడ వీలులేక కాలనీవాసులు ధుర్గంధ భరితమైన వాసనకు ముక్కన వేలు వేసుకొని నడవాల్సిన పరిస్థితి ఇదిఇలాఉండగా దేవాలయానికి వెళ్లే భక్తుల పరిస్థితి వర్ణనాతీతం. ఎంతో ప్రసిద్ది చెందిన దేవాలయాలు ఉన్న ఈ కాలనీలో పాలకులు,అధికారులు ఒకసారి పర్యటించి వాస్తవాలు తెలుసుకొని ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి వెంటనేయుద్ద ప్రాతిపదికన చర్యలుచేపట్టి సమస్యనుపరిష్కారించాలని స్థానికులు కోరారు.

శ్రీశైల మల్లన్నకు వైభవంగా వెండి రథోత్సవం

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి23,ప్రభాతవార్త : శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబా, మల్లికార్జునస్వామివార్లకు సోమవారం సేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు.ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు,హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామి అమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వ హించడం అనవాయితి. దేవస్థానం అధికారులు, అర్చకస్వాములు, వేద, ఆగమ పండింతులు పాల్గోన్నారు.

భగత్‌సింగ్ ఆశయాల సాధన కోసం పోరాడుదాం

ఆదోనిలీగల్, మార్చి 23, ప్రభాతవార్త; భగత్‌సింగ్ ఆశయాల సాధన కోసం పోరాడుదామని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు అఖండ పిలుపునిచ్చారు. సోమవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆదోనిలోని అంబేద్కర్ భవన్‌లో భగత్‌సింగ్, రాజ్‌గురు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన ఈ మహా విప్లవవీరులు యువతకు స్ఫూర్తి ప్రదాతలని పేర్కొంటూ భగత్‌సింగ్ ఆశయాలైన సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, సమాన సమాజ నిర్మాణం నేటి పరిస్థితుల్లో కూడా ఎంతో అవసరమైనవి, ప్రస్తుత సమస్యలకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా వర్ధంతి సభలు, కాగడాల ప్రదర్శనలు, సమావేశాలు నిర్వహించాలని విద్యార్థులు, యువతకు పిలుపునిచ్చారు. చమురు సంపద దురాక్రమణకై ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద యుద్ధాన్ని ఖండించాలన్నారు. వ్యవసాయ రంగాన్ని తాకట్టు పెట్టే అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకించాలన్నారు. పీఓడబ్ల్యూ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మణి, నాయులు ఈరన్న, పీడీఎస్‌యూ మండల నాయకులు రసూల్, రాజేష్, మధు, కిరణ్, వంశీ, వసంత్ పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్ టీచర్ అకాల మరణం..



కోసిగి, మార్చి 23, ప్రభాతవార్త : పుట్టింది పేద కుటుంబంలోనైనా, చదివింది మాత్రం ఉన్నత విద్యభ్యాసం.. మట్టిలో మాణిక్యంగా ఉంటున్న మాణిక్యమ్మ(35) అనే ఓ ప్రైవేట్ స్కూల్ టీచర్ అకాలంగా మరణించింది.. భర్త ఆటో నడుపుతున్నా తాను ఉన్నత చదువులు చదివినా ఎన్నడు చింతించలేదు..తాను బిఎస్సీ, బీఈడి చేసినా ఎప్పుడు ఆడంబరాలకు పోలేదు.. అయితే ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తూనే గ్రామంలోని మౌంట్ కార్మెల్ అనే ఓ ప్రైవేట్ హైస్కూల్‌లో టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్న మాణిక్యంగా సోమవారం తెల్లవారు జామున అకస్మికంగా మృతి చెందింది..పాఠశాలకు రెండురోజులు సెలవులు రావడంతో సోమవారం ఇక బడికి వెళ్లాలని తెల్లవారు జామున లేచిన వెంటనే కుప్పకూలి పోయింది.. ఇలా అకస్మికంగా అపస్మారక స్థితిలో ఉన్న మాణిక్యమ్మను ఆసుపత్రికి తీసుకెళ్లగాఅప్పటికే మృతి చెందినట్లు తెలియడంతో కాలని వాసులందరూ భోరుగా విలపించారు.. తల్లి మృతిని జీర్ణించుకోలేని చిన్న పిల్లలు రోధిస్తున్న తీరును పలువురిని కలిచివేసింది.. కాగా మాణిక్యమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతునా న్నరు..

ఆర్థిక సాయం:–అకాలంగా మృతి చెందిన మృతురాలు మాణిక్యమ్మ కుటుంబానికి కోసిగి గ్రామ సర్పంచ్ అయ్యమ్మ ఆర్థిక సాయం అందించారు.. కోసిగిలోని మౌంట్ కార్మెల్ పాఠశాలలలో టీచర్‌గా పనిచేస్తున్న మాణిక్యమ్మ మృతిచెందడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్‌అయ్యమ్మ మృతురాలి కుటుంబానికి సంతాపం ప్రకటించారు.. అనంతరం సీనియర్ నాయకులు మాణిక్యరాజు, సంజిపోగు రాజేష్‌లు సర్పంచ్ తరుపున మృతిరాలి కుటుంబ సభ్యులకు రూ.5వేల నగదును అందించారు..

ఇండియన్ ఉమెన్స్ లీగ్ జట్టులో జంపాపురం సావిత్రి..



కోసిగి, మార్చి 23, ప్రభాతవార్త : జాతీయ స్థాయిలో జరిగే ఫుట్‌బాల్ ఇండియన్ ఉమెన్స్ లీగ్ జట్టులో కోసిగి మండలం జంపాపురం గ్రామానికి చెందిన సావిత్రి అనే మహిళ జట్టులో స్థానం సంపాదించుకుంది.. ఈ నేపథ్యంలో ఈ నెల 22 నుండి 30 వరకు కేరళలోని కార్పొరేషన్ స్టేడియం త్రిశూర్‌లో జరిగే జాతీయ లీగ్ పోటీలలో సావిత్రి పాల్గొననుంది.. ఈ ఏడాది 14 టీమ్‌లు పాల్గొననున్నాయి.. ఈ టీమ్‌లకు సంబందించి సావిత్రి ఆడుతున్న టీమ్ గ్రూప్ 'బి' లో ఉంది.. గ్రామీణ ప్రాంతంలో పుట్టిన ఈ సావిత్రి సామాన్య కుటుంబానికి చెందిన గుడేగారి బసప్ప, శారదమ్మల దంపతులకు మూడో కుమార్తె.. ఈమె ఐడబ్ల్యూఎల్‌లో స్థానం సంపాదించు కున్నందుకు గ్రామంలోసంబరాలు చేసుకున్నారు.. కర్నూలుజిల్లా, కోసిగి మండలంలోని జంపాపురం గ్రామం జాతీయ స్థాయిలో నిలుస్తుందని సావిత్రి తప్పని సరిగా విజయం సాధిస్తుందిని గ్రామస్తులు, మండల ప్రజలు ఆమెను ఆశీర్వాదించారు..ఇలాంటి విజయాలు ముందుకు సాగాలని, ముఖ్యంగా గ్రామీణ యువతకు స్ఫూర్తి సావిత్రి విజయమేనని, మట్టిలో మాణిక్యాలు గ్రామంలో చాలా మంది ఉన్నారని, అలాంటి వారిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరుకుందాం..

బైకును డీకొట్టిన కారు ఇద్దరు కానిస్టేబుల్లకు గాయాలు

కోవెలకుంట్ల, మార్చి 23, ప్రభాతవార్త : విదుల్లో హాజరైయ్యేందుకు వెళ్లుతున్న కానిస్టేబుల్స్ మోటారు బైకును కారు డీ కొట్టము వారు గాయాల పాలైనారు. వివరాలోకి వెల్లితే సంజామల పోలీసులు స్టేషన్‌లో పని చేస్తున్న మహేశ్వరరెడ్డి రాంబాబు అనే ఇద్దరు కానిస్టేబుల్స్ కోవెలకుంట్ల నుండి సంజామలోఓల విదులకు హాజరు అయ్యేందుకు బైకుపై వెళ్లుతుండా కారు వచ్చి డీ కొట్టడము జరిగింది. దీనితో మోగారు బైకును నుండి ఇద్దరు రు కింద పడ్డారు వారిని 108 అంబులెన్సులో కోవెలకుంట్ల ప్రభుత్వం అసుపత్రికి తరలించి వైద్యం అందించారు.

10వతరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి జనార్ధనరెడ్డి

: 2 పరీక్షా కేంద్రాలలో సోమవారం నలుగురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు

పగిడ్యాల, మార్చి 23,ప్రభాతవార్త : పగిడ్యాల మండల పరిధిలో నిర్వహిస్తున్న 10వతరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాధికారి పి.జనార్ధనరెడ్డి సోమవారం తనిఖీ చేశారు. మండల పరిధిలో నిర్వహిస్తున్న లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల పరీక్షా కేంద్రాన్ని పరీక్షలు ప్రారంభము కాకముందుగా డీఈఓ పరిశీలించారు. ఎంత మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారనీ డిఈఓ ఆరాతీశారు. ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, డిపార్టుమెంటు అధికారి అరుణకుమారి తెలిపారు. అనంతరం పగిడ్యాల జెడ్పీపాఠశాల పరీక్షా కేంద్రాన్ని డిఈఓ పరిశీలించారు. 169 మంది విద్యార్థుల గాను అందరు పరీక్షలకు హాజరయ్యారనీ, ఇద్దరు విద్యార్థులు ప్రైవేటుగా రాస్తున్నారనీ, చీఫ్ సూపరింటెండెంటు శ్రీరామచంద్రమూర్తి, డిపార్టుమెంటు అధికారి ఎల్లనాయుడు తెలిపారు. మండల పరిధిలోని ముచ్చుమర్రి జెడ్పీపాఠశాల పరీక్షా కేంద్రాన్ని డిఈఓ తనిఖీ చేశారు. ఒక్కవిద్యార్థిమాత్రమే పరీక్షలకు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సిల్వరాచల్, డిపార్డుమెంటు అధికారి షంషీర్‌ఖాన్ తెలిపారు. డీఈఓ జనార్ధనరెడ్డి వెంట ఎంఈఓ -1,పి.సుభాన్, ఎంఈఓ -2 యర్రం మురళీమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. పగిడ్యాల సిట్టింగ్ స్క్వాడ్ బెంజిమెన్, గురుకుల పరీక్షా కేంద్రంలో వెంకట్రామిరెడ్డి, ముచ్చుమర్రి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్ రఫీఅహమ్మద్ పర్యవేక్షించారు. ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర పరీక్షా కేంద్రాల పరిసరాలను పరిశీలించారు.

పంచాయితీ కార్యదర్శిపై డిడిఓ ఆగ్రహం

: టోల్ గేట్ వేలం పాటలు వాయిదా

జూపాడుబంగ్లా, మార్చి 23, ప్రభాతవార్త : రాయల సీమలోనే ప్రసిద్ది చెందిన శ్రీరంగనాథస్వామి తిరుణాల సందర్భంగా గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించాల్సిన టోల్ గేట్ వేలం పాటలు అధికారులు వాయిదా వేశారు. టోల్‌గేట్ వేలం పాటల నిర్వాహణకు సర్పంచ్ నాగిరెడ్డిని కార్యదర్శి పిలువకపోవడంతో వేలం పాటలకు ఆయన గైర్హుజరైయారు. మద్యాహ్నం 3 గంటలకు నిర్వహించాల్సిన వేలంపాటలు సాయంత్రం 5 గంటలు అయిన వేలాలు నిర్వహించకపోవడంతో పాటదారులు వెనుతిరిగి వెళ్లిపోయారు. సర్పంచ్‌ను వేలాల నిర్వాహణకు పిలువకపోవడంపై డివిజినల్ డెవలప్‌మెంట్ అధికారి అన్వారాభేగమ్ పంచాయితీ కార్యదర్శి రాముపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుండి తీరు మార్చుకోకపోతే చర్యలు చేపట్టాల్సి వస్తుందని కార్యదర్శిని డిడిఓ హెచ్చరించారు.టోల్ గేట్ వేలాలు మంగళవారం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కావున వేలం పాటల్లో పాల్గొనేవారు ఈ మార్పును గమనించాలని కోరారు. ఈఓఆర్‌డి పద్మావతి, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మంత్రాలయం, మార్చి 23, ప్రభాతవార్త; రాష్ట్రంలో ఉన్న రైతుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న రైతుల ఇళ్లను సందర్శించారు. అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ నగదు రైతులకు వచ్చిందా లేదా అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న నగదు రాకపోతే వ్యవసాయశాఖ అధికారులను కలవాలన్నారు. అనంతరం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు రాజారెడ్డి, చావిడి వెంకటేష్, లక్ష్మయ్య, దబ్బల రోగప్ప, ఆంజనేయులు, చలపతి, లింగప్ప, భీరప్ప, దిన్నె భీరప్ప, ఏట గణేష్, ఏఈఓ తిరుమల్‌రెడ్డి, ఎంపీఈఓ రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు.

టంగుటూరు మాజీ సర్పంచ్ దాసన్నకు నివాళులు

బనగానపల్లె మార్చి 23, ప్రభాతవార్త : మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అకుమల్ల దాసన్న (50) మృతి చెందడం పట్లస్థానికంగా తీవ్రవిషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న అవుకు మండలం వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు కాటసాని తిరుపాల్ రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట వైఎస్ఆర్సీపీ నాయకులు లింగాల పెద్ద శివారెడ్డి వంగాల సురేష్ కుమార్ రెడ్డి, గాలి హనుమంతు రెడ్డి, కానాల నాగేశ్వరరెడ్డి ఇల్లూరు శివ ప్రసాద్ రెడ్డి, కైప ప్రతాప్ రెడ్డి, మీరాపురం మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

భారతీయ విప్లవ యోధుడు భగత్ సింగ్

బనగానపల్లె, మార్చి 23, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ ,డిగ్రీ కళాశాల, లో అమరవీరుల దినోత్సవాన్ని చరిత్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ లలిత ఆధ్వర్యంలో అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ లలిత మాట్లాడుతూ తొంభై అయిదు సంవత్సరాల క్రిందట బ్రిటిష్ వారిని గడగడ లాడించిన భారతీయ నిప్పు కనిక భగత్సింగ్ అన్నారు. భగతిసింగ్ రాజగురు, సుఖదేవ్ లు దేశం కోసం ప్రాణాలు అర్పించారన్నారు. డాక్టర్ కే బడే సాహెబ్ మాట్లాడుతూ భారత ప్రజలపై జరుగుతున్నా అన్యాయాలను ఎదిరించడానికి సాయుధ పోరాటాన్ని ఎంచుకొని అసమాన ధైర్య సాహసాలను ప్రదర్శించిన వీరుడు భగత్ సింగ్ అన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ విప్లవం వర్ధిల్లాల్లని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజలందరికీ ఆర్థిక స్వాతంత్రం వచ్చిన రోజే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని పేర్కొన్నారు. డాక్టర్ జె వసుంధరమ్మ, మాధవి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గున్నారు.

పాఠశాల రూపు రేఖలు మార్చిన మధుశావళి

ప్యాపిలి, మార్చి 23, ప్రభాతవార్త : పెయింట్ లేక పేరు కూడా కనపడని అత్యంత దయనీయ పరిస్థితిలో ఉన్న మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల రూపురేఖలను గ్రామానికి చెందిన మధుషావళి మార్చి వేశారు. పేరు కూడా కనిపించని ధమనీయమైన పరిస్థితిలో ఉన్న పాఠశాలను చూసి మదన పడిపోతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణనాయక్ సమస్యను సి ఆర్ పి ఎఫ్ లో పని చేస్తున్న మధుషావళి దృష్టికి తీసుకొని వచ్చారు. దీనిపై స్పందించిన ఆయన 24 వేల రూపాయలను పాఠశాలకు ఇచ్చి రూపురేఖలను మార్చివేశారు. ఆయన మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు ఇవ్వడం సంతృప్తిగా ఉందని తెలిపారు. పాఠశాల అభ్యున్నతికి సహకారం అందించిన మధుశావళిని గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు గోపాలకృష్ణ నాయక్, భార్గవి అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల యూటీఎఫ్ మండల కార్యవర్గ సభ్యునిగా పనిచేస్తూ సామాజిక స్పృహ కలిగిన నాయకునిగా పని చేస్తున్నారు. పనిచేస్తున్న పాఠశాల అభివృద్ధికి, పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తుండటం అభినందనీయమని, ప్రభుత్వ బడిని రక్షించుకుందాం.. ప్రభుత్వ బడిని కాపాడుకుందామని మండల యూటీఎఫ్ నాయకులు కార్యకర్తలు దాతల సహకారంతో ముందుకు పోవడం అభినందనీయమని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్, యూటీఎఫ్ మండల నాయకులు రాజేంద్ర,అమీర్,రహీం,శేషయ్య,మదన్ గోపాల్ అభినందించారు.

ప్రధాన కార్యదర్శిగా పి.రామకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక

డోన్, మార్చి 23, ప్రభాతవార్త : డోన్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ప్రధాన కార్యదర్శిగా పి శివరామకృష్ణ ఉపాధ్యక్షులుగా టి ఈ నాగరాజ్ గౌడ్ సహాయ కార్యదర్శిగా సైదాన్ బి ట్రెజరర్ గా మినీ గా కుమారి మహా మహిళా ప్రతినిధిగా ఈ భరణి ప్రియదర్శినులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీనియర్ న్యాయవాదులు అలా మల్లికార్జున రెడ్డి ఆంజనేయ గౌడ్ ధనుంజయ రెడ్డి రాగుల రాముడు కృష్ణమూర్తి పుల్లయ్య విజయ్ బొంకూరు రవి మద్దయ్య జి మదన్ శేఖర్ మద్దిలేటి రాఘవేంద్ర గుర్రం మనోహర్ మదన్ మాధవస్వామి శ్రీనివాసులు గోపాల్, ఆనందరావు రవి నాగేశ్వరావు వెంకట రాముడు తదితరులు ఏకగ్రీవ ఎన్నికైన వారిని అభినందించారు.

అసంపూర్తిగా జలజీవన్ మిషన్ పనులు -ఎమ్మెల్యే బీవీ

గోనెగండ్ల, మార్చి 23, ప్రభాతవార్త : ఎన్నెకండ్ల గ్రామంలో జరిగిన జలజీవన్ మిషన్ పథకం పనులపై ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అగ్రహారం వ్యక్తం చేశారు.జలజీవన్ పనులు అంతా నాసికరంగా జరిగా యని రూ.24లక్షలతో నిర్మించినట్యాంక్ ఇప్పటికే నీరులీకేజి అవుతుం దంటే పనులు ఎంత నాసిరకంగా ఉన్నాయే అర్థం అవుతుందని ఎమ్మెల్యే బీవీ అన్నారు. పనులు చేసిన కాంట్రాక్టర్‌కు బిల్లులు విడుదల చేవద్దని బిల్లులు పెండింగ్ పెట్టాలని పనులు ఎంత నశిరకంగా ఉన్నాయే చూడాలని ఆర్‌డబ్ల్యుఎస్ డీఈకి ఎమ్మెల్యే ఆదేశించారు.సోమవారం ఎన్నెకండ్ల గ్రామంలో ఆయన పర్యటించారు. వీదుల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉందని దాన్ని పరిష్కరించాలని గ్రామస్థులు కోరారు. జలజీవన్ మిషన్ కింద వేసిన పైపులు నాసిరకంవి కావడంతో పైపులు లీకేజీ అవుతున్నాయని ప్రజలు ఎమె ్మల్యే దృష్టికి తీసుకువచ్చారు. నీటి సమస్యలను పరిష్క రిస్తామని గ్రామస్థులకు హమీ ఇచ్చారు. అలాగే ఉపాధిహమీ పథకం కింద మంజూరైన మినిగోకులం షెడ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామాలలో ప్రతి ఇంటికి ఉచితంగా తాగునీటి కొళాయిని ఇచ్చిన ఘనత కూటమీ ప్రభుత్వం దేనని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు.అనంతరం గ్రామంలో ఇంటింటి తిరిగి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రూ.20వేల అకౌంట్‌లో జమ అయిందా లేదా అనిఅడిగి తెలుసుకున్నారు.అన్నదాత సుఖీభవ పథకంకు సంబందించిన కరపత్రాలను రైతులకు అందజేశారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని కూటమీ ప్రభుత్వం నెరవేర్చిందని ఆయన గుర్తు చేశారు. అలాగే గ్రామంలో సీసీ రోడ్లు,డ్రైనేజీ సమస్యలు ఉంటే మాదృష్టికి తీసుకురావాలని కోరారు.ప్రభుత్వం ఎర్పడిన 20నెలల కాలంలో అభివృద్ధి పనులు ఎమి జరిగాయి ఇంకా ఎమి జరుగుతాయో ప్రజలకు వివరించారు. ఆర్‌డిఎస్ కెనాల్ ద్వార మన ప్రాంతంలో 40వేల ఎకరాలకు నీరు అందిస్తుందని క్యాబినెట్‌లో సీఎం ఆర్‌డిఎస్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. రాయలసీమ ప్రాంతంలోని అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ విద్యాసాగర్,ఎంపీడీవో మణిమంజరి,ఏఈ శ్రీనివాసలరెడ్డి, అనంతశయన, పశువైద్యురాలు నిర్మల,పీఆర్‌ఏఈ శివశంకర్,టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్య నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు నజీర్‌సాహెబ్, బేతాల బడేసా, నూరఅహ్మద్, తెలుగు యువత మడల అధ్యక్షుడు ఐరన్‌బండ ముల్ల భాషా, కాంట్రాక్టర్ షేక్షవలి,రాంపురం రఫీక్, భగవంత్ రెడ్డి పాల్గొన్నారు.

కేదారేశ్వర స్వామి ఆలయానికి పంచలోహ విగ్రహాల విరాళం



వెల్దుర్తి, మార్చి 23,ప్రభాతవార్త : స్థానిక జర్నలిస్టు కాలనీలోని కేదారేశ్వర స్వామి ఆలయానికి వెల్దుర్తికి చెందిన రమేష్ యాదవ్ కుమార్తె రమాదేవి గౌరీ సమేత, కేదారేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా పంచలోహ విగ్రహాలకు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం రమేష్ యాదవ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దాతలను ఆలయ కమిటీ ప్రతినిధులు సన్మానం చేశారు.

తెలుగు యుగాది క్యాలెండర్ ఆవిష్కరణ

వెల్దుర్తి,మార్చి 23, ప్రభాతవార్త : ఆధ్యాత్మిక గురువు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కోయిలకొండ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం వెల్దుర్తి త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ వెల్దుర్తి ఎస్ఐ నరేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.అనంతరం త్రైతశకం తెలుగు క్యాలెండర్ లను పోలీస్ సిబ్బందికి , పలువురికి వితరణ చేయడం జరిగింది. సభ్యులు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామి రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచిక లో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి,తెలుగు పండుగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి రచించడం జరిగిందన్నారు. త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కోయిల కొండ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు రామాంజనేయలు , మల్లికార్జున, రవికుమార్, సురేఖ రాణి, పావని, గంగాధర్, శివ, చెన్నకేశవులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వారిపై కఠినచర్యలు

కర్నూలు అర్బన్, మార్చి 23, ప్రభాతవార్త : కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసులు మరియు మునిసిపల్ కార్పోరేషన్ వారు సంయుక్తంగా కర్నూలు నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు ప్రత్యేక చర్యలు చేపట్టారు.నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన కలెక్టర్ కార్యాలయం నుండి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వరకు, తదితర ప్రాంతాల్లో వాహనదారులు మరియు పాదచారులకు కలుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు విస్తృత చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా రహదారులను ఆక్రమించిన తోపుడు బండ్లు, అనధికారిక పార్కింగ్‌లు మరియు ఇతర అడ్డంకులను తొలగించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలో ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. రహదారులపై వాహనాలను అడ్డంగా నిలపకుండా ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ హెచ్చరించారు. కర్నూలు ట్రాఫిక్ ఆర్ ఎస్సై, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్‌లకు రూ.50 వేలు జరిమానా

మంత్రాలయం, మార్చి 23, ప్రభాతవార్త; నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌లకు రూ.50 వేలు జరిమానా విధించినట్లు మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి సోమవారం విలేకరులకు తెలిపారు. తుంగభద్ర నదిలో నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్‌లను సీఐ రామాంజులు, ఎస్ఐ మల్లికార్జున ఆధ్వర్యంలో దాడులు చేసి పట్టుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఇందులో భాగంగా ఒక్కో ట్రాక్టర్‌కు రూ.10 వేలు చొప్పున ఐదు ట్రాక్టర్‌లకు రూ.50 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు.

స్వాతంత్ర సమరయోధుల సేవలు చిరస్మరణీయం

డోన్, మార్చి 23, ప్రభాతవార్త : స్వాతంత్ర సమరయోధుల ప్రఖ్యాతి ఉద్యమకారులు శ్రీ భగత్ సింగ్ శ్రీ సుకు దేవ్ థాపర్ శ్రీ హరి శివరామరాజు గురు గార్ల వర్ధన్ సందర్భంగా సామాజిక కార్యకర్త మహమ్మద్ రఫీ సోమవారం తన చాంబర్లో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తలను, మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు 1)శ్రీ భగత్ సింగ్ 1907 సెప్టెంబరు 28న జన్మించారు. స్వాతంత్ర్య సమర యోధుడు. ప్రఖ్యాత ఉద్యమ కారుడు. 2) సుఖ్ దేవ్ థాపర్ 15 మే 1907 న జన్మించారు. భారత స్వాతంత్ర్య సమర ఉద్యమ కారుడు. ఇతను భగత్ సింగ్ మరియు రాజ్‌గురు ల సహచరునిగా ప్రసిద్ధి. 3) హరి శివరాంరాజ్ గురు ఆగష్టు 24, 1908 జన్మించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమకారుడు. ఇతను భగత్ సింగ్ మరియు సుఖ్ దేవ్ ల సహచరునిగా ప్రసిద్ధి. 1928 లాలా లజపతి రాయ్ మరణానికి కారణమైన బ్రిటిష్ వారిపై పగతీర్చుకోవడానికి, ఫిరోజ్ పూర్ లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హతమార్చినందులకు గాను ఈ ముగ్గురు విప్లవకారులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లను 1931 మార్చి 23న లాహోరు సెంట్రల్ జైలులో ఉరి తీశారు. మన దేశం కోసం అతి చిన్న వయస్సు లోనే ప్రాణాలు త్యాగం చేసిన ఈ స్వాతంత్ర్య సమరయోధులను అనుక్షణం స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలన్నారు అదేవిధంగా మహమ్మద్ రఫీ పట్టణంలో ఆర్.ఎం.పి డాక్టర్ గా విధు లను నిర్వహిస్తూ సామాజికసేవలు చేస్తూ రెడ్ క్రాస్ సంస్థలో చురుగ్గాని వ్యక్తిగా పనిచేస్తూ స్వతంత్రం కోసం పోరాటం చేసిన వీరులను స్మరించుకుంటూ వారి జన్మదినాలను వర్ధంతి దినాలలో ప్రత్యేకంగా గుర్తించుకొని వారిని స్మరించుకోవడం సంతోషంగా ఉందని సహచర ఆర్ఎంపీలు కొనియాడారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR MEDCHAL- MALKAJGIRI DIST AT: MEDCHAL.
ABR.CF NO : 16 OF 2025

Between
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. KSET14P-45, SUCHITRA X ROAD-2 CAO Branch. ...DISPUTANT

AND

Mr. HEMESWARA REDDY KANALA & OTHERS ...OPPONENTS

To,

1. Mr. K. Hemeswara Reddy, S/O. Rami Reddy, Aged About 37 Years, Occ: Business, Jayarami Reddy Eggs & Chicken Centre, Nandyal, A.P. R/O. H.No.10-84.E4, Telugupeta, Nandyal, Kurnool Dist, A.P.

2. Mr. Kottala Ramanaiah, S/O. Krishnudu, Aged About 37 Years, Occ: Police Constable-2975, Badhratha No.124373, Office Of Inspector Of Police, Nandyal III Town P.S., Andhra Pradesh. R/O. H. No.4-121, Avuladoddi Village, Dhone, Kurnool Dist, Andhra Pradesh.

3. Mr. Harivaram Dastagiri, S/O. Mahaboob Saheb, Aged About 58 Years, Occ: Secondary Grade Teacher Emp. Id.951892, Cfms Id.14436620 Zphs Sirvella, Education Dept.Andhrapradesh, R/O. H.No.29/278-G-4-A, Suddulapeta, Revenue Ward No. 29, Nandyal, Kurnool Dist, Andhra Pradesh.

4. Mr. Momin Jakheer Hussain, S/O. Gulam Basha, Aged About 34 Years, Occ: Business, M.G. Brothers Welding Shop, Athmakur Road, Nandyal, A.P. R/O. H. No.7/80-C5-8, Nadigadda, Nandyal, Kurnool Dist, Andhra Pradesh.

5. Mr. Raja Sekhar Reddy, S/O. Prathap Reddy, Aged About 39 Years, Occ: Paddy Business & Commission Agent, Nandyal, Kurnool Dist, A.P. R/O.H. No.28-1051-F2, Teachers Colony, Main Road, Nandyal, Kurnool Dist, Andhra Pradesh.

6. Mr. Dasari Mahesh Kumar, S/O. Madhusudhan Rao, Aged About 34 Years, Occ: Paddy Business & Commission Agent, Nandyal, A.P. R/O. H.No.21-340, B, Kota Street, VTC Nandyal, Kurnool Dist, Andhra Pradesh.

7. Mrs. Kanakala Rama Lakshmi, W/O. Rami Reddy, Aged About 51 Years, Occ: Ps-Mother, R/O. H.No.10-84.E4, Telugupeta, Nandyal, Kurnool Dist, Andhra Pradesh.

Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of **Rs. 5,97,825/-**. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the **07-04-2026 at 1:00 PM** failing which the matter will be decided exparte in accordance with law.

//BY ORDER OF THE APPELLATE AUTHORITY//

J. SRINIVAS REDDY, ADVOCATE, Hyderabad.

04 page 24_04 page 24.qxd 23-03-2026 PM 10:45 Page 1

సామాజిక న్యాయం కోసం పోరాడిన దొమ్మేటి వెంకటరెడ్డి.. మార్గదర్శకం

– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధిః

సామాజిక న్యాయం, విద్యాప్రబోధం, అనగారిన వర్గాల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి స్ఫూర్తిని భావితరాలు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర జి రాజకుమారి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో దొమ్మేటి వెంకటరెడ్డి 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్వో రామునాయక్, బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య, బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ ఉశేన్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి శెట్టి బలిజ

సమాజానికి చెందిన ప్రముఖ నాయకుడిగా ఆ వర్గం హక్కుల కోసం బ్రిటీష్ పాలన కాలంలోనే పోరాడిన మహోన్నత వ్యక్తిగా గుర్తింపు పొందారన్నారు. సమాజంలో వెనకబడిన వర్గాల కోసం న్యాయం జరగాలనే లక్ష్యంతో ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని కొనియాడారు. విద్య ప్రాధాన్యతను గుర్తించిన వెంకటరెడ్డి ముఖ్యంగా వయోజన విద్యకు ప్రోత్సాహం ఇచ్చి ప్రతిఇంటికి అక్షరాస్యతను తీసుకెళ్లెందుకు కృషిచేశారని తెలిపారు. కార్యక్రమాన్ని జిల్లా యంత్రాగం ఆధ్వర్యంలో ముఖ్యంగా బీసీ సంక్షేమశాఖ సమన్వయంతో నిర్వహించినట్లు తెలిపారు. దొమ్మేటి వెంకటరెడ్డి కోనసీమ జిల్లాలోని బోడసకుర్రు గ్రామంలో జన్మించినట్లు గుర్తుచేసి కోనసీమలో ఆయన సేవలు చిరస్మరణియమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, సేవాభావం భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

వైభవంగా వీరభద్రస్వామి రథోత్సవం

ఆస్పరి,మార్చి 23,ప్రభాతవార్త:

మండల పరిదిలోని కైరుప్పల గ్రామంలో కొలిచేవారికి కొంగు బంగారంగా వెలుగొందుతున్న శ్రీ వీరభద్రస్వామి, కాళీకాదేవిల రథోత్సవం సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం ఆలయంలో స్వామివారికి అకుల పూజ, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీవీరభద్రస్వామి, కాళీకాదేవిల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో కూర్చోపెట్టి అంబలి ప్రసాదం సమర్పించి రుద్రహోమం నిర్వహించి జనసంధోహం మధ్య రథోత్సవాన్ని బసవన్న కట్ట వరకు లాగి తిరిగి యథాస్తానానికి చేర్చారు. ఈ రతోత్సవ కార్యక్రమానికి కారుమంచి, కల్లపరి, పుప్పాలదొడ్డి, చెన్నంపల్లి, యాటకల్లు, దొడగొండ, అల్లారుదిన్నె, గ్రామాలతో పాటు తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

విచ్చేసిన బక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రథోత్సవం సంధర్భంగా ఆలూరు ఎమ్మెల్యే బుషినే విరుపాక్షి , వైసిపి రాష్ట్ర కార్యదర్వి తెర్నెకల్ సురేందర్‌రెడ్డి వైసిపి మహిలా రాష్ట్ర అధ్యక్షురాలు శశికళ స్వామి వారిని దర్వించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం రతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయుడు, వీరభద్రి, ఎంపిటిసి లక్ష్మి,సర్పంచ్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎల్‌పిజీ గ్యాస్ కొరత లేదు

: అవసరానికి మించి బుకింగ్ చేయొద్దు: కలెక్టరు

నంద్యాల, మార్చి 23,ప్రభాతవార్తప్రతినిధి :

జిల్లాలో ఎల్‌పిజీ గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని ప్రజలు అనవసరముగా అందోళనకు గురి కావల్సిన అవసరము లేదని జిల్లా కలెక్టరు రాజకుమారి చెప్పారు. సోమవవారము కలెక్టరేట్‌లోని పిజిఆర్‌యస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరాస్కార వేదిక కార్యక్రమంల అనంతరము అదికారులతో పలు అంశాలపై సమీక్షనిర్వహించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ ఇటీవలిఅపోహల కారణంగా గ్యాస్ కొరత ఉందన్న ప్రచారము ప్రజల్లో భూయాందోళ లు సృష్టిస్తోందని తెలిపారు. జిల్లాలో సదారణంగా రోజుకు సుమారు 5500 ఎల్‌పిజీ గ్యాస్ బుకింగ్ నమోదు అవుతుండగా ప్రస్తుతము భయాందోళన ప్రభావముతో అ సంఖ్య 10000 వరకు పెరిగిందని పేర్కొన్నారు. అయితే సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని వినియోగదారులు అవసరానికి మించి బుకింగ్ చేకుండా సహకరించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అదేశాల మేరకు జిల్లాల్లో ఇండక్షన్ స్టవ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా చర్యలు చేపట్టాలనిఅదికారులను అదేశించారు. ఇందుకు సంబందించి ఇండక్షన్ స్టవ్‌ల లభ్యతధరలు తదితర వివరాలను సేకరించి ప్రజలకు అవగాహణ కలించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. గ్యాస్ కనెక్షన్‌విషయంలో కొన్ని ప్రాంతాల్లో యంపిడిఓలు పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన నివేదికలో తేడాలు ఉన్నట్లు గుర్తించామని క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి ఖచ్చితమైనవివరాలను సమర్పించాలని అదికారులకు అదేశాలు జారీ చేశారు ప్రజలకు సరైన సమాచారం అందించడము అదికారుల బద్యాత అన్ని స్పష్టము చేశారు. ఈ కార్యక్రమంలో జేసి కార్తక్,డిఆర్ఓ రాంనాయక్ . ట్రైనీ డిప్యుటి కలెక్టరు తోగట ప్రాయాంక తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం

: వీసీ డా. పి. చంద్రశేఖర్

కర్నూలు హాస్పిటల్ మార్చ్ 22 ప్రభాతవార్త:

వైద్య విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం అవసరమని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. పి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కర్నూలు మెడికల్ కాలేజీలో స్పోర్ట్స్ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల వ్యక్తిగత నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని, శారీరక దారుఢ్యం పెరిగి జీవిత సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థం వస్తుందని తెలిపారు. యూనివర్సిటీ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కళాశాలలో స్పోర్ట్స్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రతి సంవత్సరం రూ.10 లక్షలు కేటాయిస్తామని, క్రీడా సామగ్రి కోసం రూ.2 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. కే. చిట్టి నరసమ్మ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

– ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

వెలుగోడు,మార్చి 23,ప్రభాతవార్త:

రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం వెలుగోడు పట్టణ దాసరి పేటలో రైతు భరోసా లబ్దిదారులకు రైతు భరోసా వారి బ్యాంక్ ఖాతాలో జయ అయిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల మేనిఫెస్టోలో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలన్ని అమలు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే పని చేస్తుందన్నారు. వెలుగోడు మండలంలో 5827 మంది రైతులకు రూ.3.38కోట్లు అన్నదాత సుఖీభవ లో భాగంగా మూడవ విడత మొత్తం వారివారి బ్యాంక్ ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనువాసులు గౌడ్, ఎంపిడివో మధుసూధన్‌రెడ్డి, డిప్యూటి ఎంఈవో చాండ్‌బాష, ఏవో స్వాతి, ఏడి వెంకటేశ్వర్లు, నియోజకవర్గం సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి, ఆత్మకూరు మార్కెట్‌యార్డు చైర్మన్ వంగాల కృష్ణారెడ్డి, వెలుగోడు సింగిల్ విండో అధ్యక్షుడు మండ్ల శివశంకర్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ అబ్దుల్‌కలాం, టిడిపి సీనియర్ నాయకులు అమీర్‌పంజా, మండల ప్రదాన కార్యదర్శి రమణ, రఘుస్వామిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఖలీల్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు మొమిన్‌రసూల్, ప్రదాన కార్యదర్శి శీలం వీరభద్రుడు, డాక్టర్.జాకీర్‌హుసేన్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి కీలకం.. జనగణన-2027

: జనగణన-2027కు పకడ్బంబీ సన్నద్ధ త..

: గృహ జాబితా, గృహ జనగణనపై అధికారులకు సమగ్ర శిక్షణ..

: ఆన్‌లైన్ విధానంపై ప్రత్యేక అవగాహన అవసరం

కర్నూలు, మార్చి 23 ప్రభాతవార్త:

దేశాభివృద్ధికి కీలకం జనగణన-2027 అని, అధికారులు గృహ జాబితా మరియు గృహ జనగణన ప్రక్రియలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. సోమవారం జనగణన-2027 తొలి దశలో నిర్వహించనున్న గృహ జాబితా (బ్లిన్ల్ లిస్ట్) మరియు గృహ జనగణన కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు సంబంధించి ఫీల్డ్ ట్రైనర్స్ మరియు సంబంధిత అధికారులకు కర్నూలులోని జి. పుల్లయ్య ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి అత్యంత కీలకమని, ప్రతి వివరాన్ని పకడ్బందీగా మరియు ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. 2011లో నిర్వహించిన జనగణనతో పోలిస్తే ఈసారి పద్ధతులు మరియు సాంకేతిక విధానాలు భిన్నంగా ఉంటాయని తెలిపారు. గతంలో భౌతిక ఫారాల ద్వారా వివరాలు సేకరించగా, ప్రస్తుతం పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో సమాచారాన్ని నమోదు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. జనగణన నిర్వహణ కోసం ప్రతి మండల స్థాయిలో ఇద్దరు అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. ఈ అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేసే ఎన్యూమరేటర్లకు సమగ్ర శిక్షణ అందించి, వారు ఖచ్చితంగా విధులు నిర్వహించేలా చూడాలని సూచించారు. జనగణన ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి వివరాన్ని జాగ్రత్తగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. శిక్షణ కార్యక్రమాలను

అత్యంత పకడ్బందీగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో ఎన్నికల ప్రక్రియతో పాటు జనగణన కూడా అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రక్రియగా పేర్కొంటూ, దీని ద్వారా ప్రతి పౌరుడి వివరాలను సమగ్రంగా సేకరించి దేశ అభివృద్ధి రూపకల్పనకు ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ బరిహ, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.జి.వి కృష్ణ, మాస్టర్ ట్రైనర్స్ గోవింద రెడ్డి, సర్వేశ్వర రెడ్డి, షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండువగా శ్రీ చౌడేశ్వరీమాత జ్యోతి మహోత్సవం

: టీసీ ఇందిరమ్మ ప్రత్యేక పూజలు

: భక్తులతో కిక్కిరిసిన నందవరం

: 900 జ్యోతుల దేదీప్యమాన ఊరేగింపు

బనగానవల్లె, మార్చి 23 ప్రభాత వార్త:

మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ కాశీ విశాలాక్షిమి ప్రతిరూపమైన శ్రీ చౌడేశ్వరీమాత ఉగాది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన జ్యోతి మహోత్సవం వైభవంగా జరిగింది. ఆదివారం అర్ధరాత్రి ప్రారంభమైన ఈ మహోత్సవం సోమవారం ఉదయం జ్యోతులు ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన అగ్నిగుండం మీదుగా అమ్మవారి సన్నిధికి చేరడంతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది మొక్కుబడుల నేపథ్యంలో భారీ సంఖ్యలో జ్యోతులు రావడంతో చెన్నకేశవ ఆలయం ప్రాంగణం నుంచి అమ్మవారి దేవస్థానం వరకు ప్రధాన రహదారి మొత్తం జ్యోతుల ఊరేగింపుతో ప్రకాశవంతంగా మారింది. ఆలయ ఉప కమిషనర్ మరియు ముఖ్య కార్యనిర్వాహణాధికారి నల్లకాల్వ శ్రీనివాసులు రెడ్డి, ఆలయ చైర్మన్ పీవీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున విశ్వబ్రాహ్మణుడు భాస్కరయ్య అమ్మవారికి దృష్టి చుక్క పెట్టి, ఆలయం ఎదుట అగ్నిగుండం రాజేయడం ద్వారా ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. అనంతరం ఈఓ శ్రీనివాసులు రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధి రాజేశ్వరరావు జ్యోతి మండపం వద్ద పూజలు నిర్వహించి ఊరేగింపును ప్రారంభించారు. ముందుగా సర్కార్ జ్యోతి బయలుదేరగా, భక్తులు గోధుమపిండి, నెయ్యి,

సుగంధ ద్రవ్యాలతో తయారు చేసిన జ్యోతులను పూలతో అలంకరించి తలపై ధరించి వాద్యబృందాల మధ్య నృత్యం చేస్తూ భక్తిగీతాలు ఆలపిస్తూ ఆలయానికి చేరుకున్నారు. అర్ధరాత్రి 1:30 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు ఈ ఊరేగింపు కొనసాగింది. అలాగే భక్తులు ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో నిప్పు కణికలపై నడిచి అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ఏడాది ఎప్పటికంటే ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరై ఉత్సవాన్ని తిలకించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయం బయట, ప్రాంగణంలో ఇనుప బారికేడ్లు ఏర్పాటు చేసి క్యూ లైన్ల ద్వారా దర్శనం కల్పించారు. ప్రత్యేక పూజలు, గర్భగుడి ప్రవేశాన్ని తాత్కాలికంగా నిలిపివేసి కేవలం దర్శనానికే అనుమతి ఇచ్చారు. జ్యోతి మహోత్సవం ప్రశాంతంగా సాగేందుకు బనగానపల్లె సీఐ ప్రవీణ్ కుమార్, మంజునాథ్ రెడ్డి, నందివర్గం, ఎస్సైలు దుగ్గిరెడ్డి, కల్పన, భూపాలుడు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నందవరం, వలుకూరు పీహెచ్‌సీ వైద్యులు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి భక్తులకు సేవలు అందించారు. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపి రాకపోకలకు సౌకర్యం కల్పించారు. గ్రామ రైతు సంఘ సభ్యులు ఉత్సవాలకు సహకారం అందించారు. రాష్ట్రం నలుమూలల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి కృపను పొందారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన సత్రం, యాదవ, ఆర్యవైశ్య, తొగటవీర, కరివేన బ్రాహ్మణ అన్నదాన సత్రాలు ఉచిత భోజనాన్ని అందించి భక్తి సేవలో భాగమయ్యాయి.

నత్తనడకన కొబ్బరి చిప్పల గౌడౌన్...!

: గడువు ముగిసిన..? పని అక్కడే...?

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి23,ప్రభాతవార్త :

శ్రీశైలక్షేత్రంలో గుత్తేదారుల పనులు కావాలంటూ చక్కర్లు కొడుతూ ఉంటారు గుత్తేదారులు.ఇతర గుత్తేదారులు టెండర్లలో పాల్గొనకుండా నయనో, భయనో, పలుకుబడో,రాజకీయమో చేసి కొందరు గుత్తేదారులు పనులు దక్కించుకుంటున్నారు.టెండర్ నిబందనల ప్రకారం పనులు ఇచ్చిన గడవులోపు పూర్తి చేయాల్సి ఉంది. అయితే కొందరు గుత్తేదారులు మాత్రం పనులు నత్తనడకన సాగిస్తూ ఉన్నారన్న ఆరోపణలు వేల్లువేత్తుతున్నాయి.శ్రీశైలం ఇంజనీరింగు విభాగం వారు కొబ్బరి చిప్పల గౌడ్‌న్ నిర్మాణానికి టెండర్ పిలిచారు.నిబందనలు ప్రకారం గుత్తేదారుడు పనిని పూర్తి చేయకపోవడంలో అంతర్యం ఏమిటన్నది తెలియాల్సి ఉంది.ఇంజనీరింగు అధికారుల పర్యవేక్షణ లోపం ఏమైన ఉందా..?సకాలంలో పనిచేయక పోవడంలో గుత్తేదారుడు నిర్లక్ష్యం ఏమై ఉంటుందా..? అనేది పలు అనుమానాలకు తావిస్తుంది.పనుల అలస్యం చేస్తున్న గుత్తేదారులపై ఇంజనీరింగు అధికారులు ఎందుకు చర్యలు

తీసుకోవడం లేదన్న విమర్శలు కూడా లేకపోలేదు. నత్తనడకన సాగుతున్న పనులపై శ్రీశైలం ఇంజనీరింగు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పనుల త్వరితగతిన పూర్తి చేసే విధంగా గుత్తేదారులకు సూచనలు చేస్తే బాగుంటుంది.

క్షయ వ్యాధి నివారణకు సమిష్టిగా కృషిచేయాలి

– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, మార్చి 23, ప్రభాతవార్త

ప్రతినిధిః

క్షయ వ్యాధి నిర్మూలనకు సమిష్టి కృషిచేసి జిల్లాను క్షయ రహితంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమ అనంతరం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని పోస్టర్‌లను అవిస్కరించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్వో రాము నాయక్, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ తోగట ప్రియాంక, డిఎంహెచ్ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈసందర ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మైకో బ్యాక్టీరియం, ట్యూబర్‌క్యూలోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల క్షయ (టిబి) వ్యాధి వస్తుందని తెలిపారు. ఈబ్యాక్టీరియా ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తు శరీరంలోని ఇతర భాగాలపై కూడ ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. క్షయ వ్యాధి గ్రస్థుల నోటి నుండి వచ్చే లాలజలకు చుక్కల ద్వారా ఈవ్యాధి సులభంగా వ్యాపిస్తుందని దగ్గు, తుమ్ము, మాట్లాడడం, పాడటం వంటి సందర్భాలలో ఇతరులకు సోకే ప్రమాదం ఉందని వివరించారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, దగ్గువచ్చినప్పుడు నోరుమూయడం, అనుమానస్పద లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలందరికి మెరుగైన ఆరోగ్యసేవలను అందించడమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న క్షయ రహిత భారత్ (టిబి ఫ్రీ ఇండియా) కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం, ఆరోగ్యశాఖ సంయుక్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే నిక్షయ పోషణ అభియాన్ కింద క్షయ రోగులకు పౌష్టికాహారం కోసం నెలకు రూ.1000 వరకు డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) ద్వారా ఆర్థికసాయం అందిస్తున్నట్లు తెలిపారు. క్షయ నిర్ధారణ కోసం ఛాతి ఎక్స్‌రే, శ్లేష్మా పరీక్ష వంటి ప్రాథమిక పరిక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి 24న జరిగే ప్రపంచ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జన భాగస్వామ్యంతో క్షయను అంతం చేద్దాం అనే నినాదంతో ప్రతిఒక్కరు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యల పరిస్కారములో జాప్యం ఉండరాదు

నంద్యాల,మార్చి 23,ప్రభాతవార్తప్రతినిధి

ప్రజల సమస్యలను పరిస్కరించడము అదికారులు ఎటువంటి జాప్యం నిర్లక్ష్యం వహించికుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర న్యాయ ముస్లింమైనార్టి శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ చెప్పారు. సోమవారము నంద్యాలలోని రాజ్‌ట్యాకీస్‌లో ప్రజాదర్భారు నిర్వహించారు. మంత్రి కి ప్రజలకు సమస్యలను చేతపట్టుకు క్యూలైనులో నిలబడిమరీ అర్జిలు అందించారు.ఈసందర్భముగా మంత్రి అక్కడిక్కడే కొన్ని సమస్యలను పోన్‌లోనే పరిష్కరించారు, మరకొన్నింటిని వెంటనే పరస్కరించాలని నిర్లక్ష్యం వహించరాదని అదేశాలు జారీ చేశారు.చాలా వరకు వచ్చిన సమస్యలను కొందరు అదికారులను అక్కడికి పిలిపించి పరిస్కరించారు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యలు మఅ దృష్టికి తెచ్చినపుడు వాటిని తిరష్కరించకుండా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిస్కరించాలని కాఉ రేపు మాపు అంటు అఫీసుల చుట్టు తిప్పుకోరాదని చెప్పారు.

మిర్చి యార్డ్‌లో అధికారుల పరిశీలన



కర్నూలు అర్బన్, మార్చి 23 ప్రభాతవార్త:

కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో కమిటీ పాలక మండలి సభ్యులు చైర్మన్, వైస్ చైర్మన్, సెలెక్షన్ గ్రేడ్ సెక్రెటరీ మరియు డైరెక్టర్లు కలిసి మిర్చి యార్డును సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ప్రస్తుత ధరలపై విచారణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యార్డ్‌లో ఉపయోగిస్తున్న ఎలక్ట్రానిక్ తూకాలను తనిఖీ చేసి వాటి సీల్స్‌ను పరిశీలించారు. ఎక్కడా అవకతవకలు, మోసాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తూకాలు పూర్తయ్యే వరకు సూపర్‌వైజర్లు దగ్గర ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే వ్యాపారులతో సమావేశమై, రైతులు తమ పంటలను యార్డ్‌కు తీసుకువచ్చినప్పుడు వారికి సంతృప్తికరమైన ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గోల్కొండ అజ్మత్ భీ, వైస్ చైర్మన్ కె. శేషగిరి శెట్టి, సెలెక్షన్ గ్రేడ్ సెక్రెటరీ ఆర్. జయలక్ష్మీ, డైరెక్టర్లు ఎ. మారుతి శర్మ, కె. సువార్తమ్మ, ఏసన్న, పవన్ కుమార్, జి. శ్రీధర్ మరియు సూపర్‌వైజర్ నగేష్ పాల్గొన్నారు.

పన్ను వసూళ్ళల్లో ఉదాసీనత వీడాలి

– నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్

కర్నూలు మున్సిపల్, మార్చి 23,

ప్రభాతవార్తః

నగర పరిధిలోని ఆస్తి పన్ను వసూళ్ళల్లో ఉదాసీనత వైఖరి వీడి వేగవంతం చేయాలని కమిషనర్ పి విశ్వనాథ్ స్పష్టం చేశారు. సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ విభాగ సిబ్బందితో పన్ను వసూళ్ళపై సమీక్ష నిర్వహించారు. వసూళ్లు స్వల్పంగా ఉన్న టాప్ 50 సచివాలయాల వారిగా సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలంటే పన్ను వసూలు కీలకమని ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని తెలిపారు. మిగిలిన గడువు చాల తక్కువ ఉన్నందున బకాయిదారులక మరింత సమయం ఇవ్వకుండా కఠినంగా వ్యవహరించాలన్నారు. ఒత్తిడిలకు తలొగ్గకుండా మొండి బకాయిదారుల ఆస్తులు జప్తు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సిబ్బంది కొరత ఉన్న చోట ఇతర కార్యదర్శుల సహకారం తీసుకొని వసూళ్ళను వేగవంతం చేయాలని సూచించారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ఆర్‌ఓలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్ఎలు, అడ్మిన్లు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం.!

ఎమ్మిగనూరు మార్చి 23,

ప్రభాతవార్త :

గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైన సంఘటన సోమవారం జరిగింది. ఎమ్మిగనూరు రూరల్ ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామ పొలిమేరలోని నాగలాపురం వంక పక్కన మహాలక్ష్మి పత్తి మిల్లు ఎదురుగా ఉన్న ఎర్రకోట గ్రామానికి చెందిన బోయ రాముడు యొక్క మొక్కజొన్న పొలంలో ఒక గుర్తు తెలియని శవం ఉందని సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలనికి చేరుకొని పరిశీలించగా గత రెండు రోజుల కిందట అనుమానాస్పదంగా కాల్చినట్లు ఉందన్నారు. అతని వయసు సుమారు 25 నుండి 30 సంవత్సరాలు ఉంటుందని ఎత్తు సుమారు 6 అడుగులు ఉంటుందన్నారు. కుడిచేతి ఉంగరపు వేలికి ఉంగరం ఉంది. పై వ్యక్తిని గుర్తుపట్టిన వారు, సుమారు మూడు నాలుగు రోజుల నుంచి ఎవరైనా కనపడని వ్యక్తి ఉన్న ఎమ్మిగనూరు రూరల్ పోలీస్ వారికి తెలియజేయ వలసిందిగా కోరడం జరిగింది.